https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 34 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం,నవంబర్,3, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..

- 29న భారీ బహిరంగ సభ-కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు-మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర

హైదరాబాద్,నవంబర్,02 :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన



అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఆప్‌కు భారీ షాక్.. బీజేపీలో చేరిన అసంతృప్త నేతలు



పంజాబ్:పంజాబ్ లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు మరో భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. ఆప్ పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పంజాబ్ ఆప్ కీలక తిరుగుబాటు నేతలు సోమవారం ఉదయం ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోకి ప్రవేశించిన వెంటనే వీరంతా ‘బీజేపీ జిందాబాద్’ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఆప్ నాయకత్వపు ఏకపక్ష నిర్ణయాలు, విధానాలతో విసిగిపోయిన నాయకులు కాషాయ గూటికి చేరేందుకు సిద్ధం కావడంతో జాతీయ స్థాయిలో తీవ్ర రాజకీయ చర్చనీయాంశంగా మారింది.బీజేపీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఈ అసంతృప్త ఆప్ నేతలు అధికారికంగా కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యేలు హర్మీత్ సింగ్ పఠాన్మజ్రా, చేతన్ సింగ్ జౌరమజ్రా, కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ బీజేపీలో చేరారు. పంజాబ్ బీజేపీ అధ్యక్షుడు కేవల్ సింగ్ ధిల్లాన్, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా పార్టీలో చేరినందుకు అభినందనలు తెలిపారు. త్వరలో పంజాబ్‌లో జరగనున్న శాసనసభ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు, ప్రజాప్రతినిధులు ఆప్‌ను వీడి బీజేపీలో చేరడం కేజ్రీవాల్ నేతృత్వంలోని పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించే పరిణామంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆప్ అవినీతి, అంతర్గత కలహాల వల్లే నాయకులు పార్టీని వీడుతున్నారని బీజేపీ వర్గాలు స్పష్టం చేస్తుండగా, ఈ చేరికల ద్వారా పంజాబ్‌లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని కమలదళం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యం : అమిత్ షా

అరాచక మార్గాల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపణ

హైదరాబాద్,నవంబర్,02 :వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో కూరుకుపోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి రావడం సాధ్యం కాకపోవడంతో అరాచక మార్గాల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో ఆయన పోస్టు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ‘లోక్‌తంత్ర బచావో – అరాచకత హటావో’ (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచక వాదాన్ని అంతం చేద్దాం) మహా పాదయాత్రలో తాను పాల్గొంటున్నట్లు అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్రలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని పార్టీ నాయకులు అంచనా



వేస్తున్నారు. పాదయాత్ర ముగిసిన తర్వాత నిర్వహించనున్న బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆయన మరిన్ని విమర్శలు చేసే అవకాశం ఉండటంతో సభలో ఆయన ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

రామమందిరం విరాళాల కేసు..

విచారణ ముగించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, నవంబర్ 02: అయోధ్య రామమందిరం విరాళాల కేసులో దాఖలైన పిటిషన్ల విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశాలు వెలువరించింది.విరాళాల చోరీ కేసు ట్రయల్‌లో స్థానిక కోర్టుకు సాయపడేందుకు రిట్ పిటిషనర్లకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది కేవలం నిందితుడికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న సాధారణ కేసు కాదని పేర్కొంది. ఇందులో కొంత ప్రజా ప్రయోజన అంశం కూడా ఇమిడి ఉందని తెలిపింది. అందువల్ల కోర్టుకు సహకరించేందుకు మీకు అవకాశం కల్పిస్తున్నామని పిటిషనర్లకు ధర్మాసనం వివరించింది.జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో సిట్ చార్జ్ షీట్ దాఖలు చేసిందని సుప్రీంకోర్టుకు సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. విరాళాల కేసులో చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక మేజిస్ట్రేట్‌కు సుప్రీంకోర్టు ఆదేశించింది. రామమందిరం నిర్మించే స్థలంపై సరిహద్దుల పునఃపరిశీలన కోరుతూ దాఖలైన నూతన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రక్కును ఢీకొట్టిన ఓమ్ని వ్యాన్ ఆరుగురు దుర్మరణం

లక్నో,నవంబర్,02 :ఉత్తరప్రదేశ్‌లోని ఖుషీనగర్ జిల్లా పరిధిలో అత్యంత భయానక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తరువా దిహ్ ప్రాంత సమీపంలో ఎనిమిది మంది ప్రయాణికులతో వెళ్తున్న మారుతి ఓమ్ని వ్యాన్, ఎదురుగా అహిరౌలి నుంచి హాటా వైపు వెళ్తున్న భారీ ట్రైలర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు వ్యాన్ ముందు భాగం నుజ్జునుజ్జయి పోయింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ఆరుగురు తీవ్ర రక్తస్రావమై ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారని ఖుషీ నగర్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్ సిద్ధార్థ వర్మ అధికారికంగా ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఇద్దరు క్షతగాత్రులను మెరుగైన అత్యవసర వైద్య

చికిత్స నిమిత్తం గోరఖ్‌పూర్‌లోని బీఆర్‌డీ మెడికల్ కాలేజీకి తరలించారు. మృతుల శరీరాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక మార్చురీకి తరలించారు.

త్రివర్ణ పతాకం చేతబూని హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

కదంతొక్కిన కాషాయ శ్రేణులు

- ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి’ నినాదంతో బీజేపీ ర్యాలీ-బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర-పాదయాత్రకు ముందు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు-కాంగ్రెస్ తీరుపై సోషల్ మీడియా వేదికగా అమిత్ షా తీవ్ర విమర్శలు-



హైదరాబాద్,నవంబర్,02 :నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర మొజాంజాహీ మార్కెట్ వద్ద ముగియనుంది. అక్కడ జరిగే కార్నర్ మీటింగ్‌లో అమిత్ షా ప్రసంగించనున్నారు. ఢిల్లీలో ఆదివారం ‘ఇండియా’ కూటమి నిర్వహించిన ర్యాలీలో బీజేపీపై చేసిన విమర్శలకు ఆయన ఇక్కడ దీటైన సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. పాదయాత్రకు ముందు, కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. “వరుస ఓటములతో కుంగిపోయిన కాంగ్రెస్, ఇప్పుడు అరాచక చర్యలతో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి అయినా సరే అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ మహా పాదయాత్రలో పాల్గొంటున్నాను” అని ఆయన ‘ఎక్స్’లో పేర్కొన్నారు. నగర పర్యటనలో భాగంగా, తొలుత అమిత్ షా చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నేపథ్యంలో బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, అఫ్జల్‌గంజ్ సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాలను దారి మళ్లించారు.

రెవెన్యూ, ఫారెస్ట్ భూముల సరిహద్దు వివాదాలకు చెక్ పెడతాం

మంత్రి పొంగులేటి

హైదరాబాద్,నవంబర్,02 :రాష్ట్రంలో రెవెన్యూ, ఫారెస్ట్ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే అండ్ సెటిల్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రెండు విభాగాల సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదన్నారు. రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో సర్వేలు చేపట్టాలని, ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలన్నారు. శాస్త్రీయంగా సరిహద్దులను నిర్ధారించడం ద్వారా భవిష్యత్తులో తిరిగి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా శాశ్వతంగా తెరపడుతుందన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్‌మెంట్, భూ రికార్డుల శాఖ ద్వారా ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు అమలు చేస్తోందన్నారు.భూ రికార్డుల్లో పారదర్శకత.. భూ రికార్డులలో



పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పట్టుదలతో పనిచేసి దశాబ్దాల నాటి భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సర్వేకు క్షేత్ర స్థాయిలో రైతులు, ప్రజలు సహకరించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో కమిటీలను ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పీసీసీఎఫ్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దారుణం.. మద్యం మత్తులో

ఐదేళ్ల కుమారుడిని చంపిన తండ్రి

హైదరాబాద్, నవంబర్ 2: నగరంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో కన్న కొడుకునే హత్య చేశాడో కసాయి తండ్రి. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శిల్పినగర్‌లో ఈ ఘటన వెలుగుచూసింది. తండ్రి విద్యాసాగర్.. ఐదేళ్ల బాలుడి గొంతు నులిమి దారుణంగా చంపేశాడు. బోరబండలో జీవిస్తున్న విద్యాసాగర్, దుర్గ దంపతులకు ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. దుర్గ క్యాటరింగ్ పనికి వెళ్తుండగా.. విద్యాసాగర్ మద్యానికి బానిసగా మారినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గత రాత్రి కూడా విద్యాసాగర్ ఫుల్‌గా మద్యం సేవించి.. తన ఐదేళ్ల కొడుకు గొంతునులిమి దారుణానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో బాలుడి తల్లి దుర్గ క్యాటరింగ్ పనికి వెళ్లినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూడగా కుమారుడు విగతజీవిగా కనిపించడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. విషయం తెలిసిన స్థానికులు వెంటనే బోరబండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి



చేరుకున్న పోలీసులు అక్కడి పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడు విద్యాసాగర్ అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

దాహార్తి సమస్య తలెత్తకుండా ముంద స్తుగానే పకడ్బంది చర్యలు:కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (డీకే చాటింపు): జిల్లాలో ఎక్కడ కూడా వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమా వేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం పలు కీలక అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న వేసవి సీజన్లో ప్రతి నివాస ప్రాంతానికి ప్రజల అవసరాలకు సరిపడేలా రక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా అధికా రులు ప్రణాళికాబద్ధం గా వ్యవహరించా లన్నారు. తాగునీటి సరఫరా తీరుతెన్ను లను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నట్లుగా గమనిస్తే, సంబంధిత ప్రాంతాలకు ప్రత్యా మ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని అందించేలా కార్యాచరణ రూపొం దించుకోవాలని సూచిం చారు. అవసరమైన ప్రాంతాలలో వ్యవసా య బోరుబావులను అద్దెకు తీసుకునేందుకు వీలుగా గుర్తించాలని, మంచినీటి ట్యాంక్ లు, పైప్ లైన్ వంటి పను లను యుద్ధప్రాతిప దికన పూర్తి చేయించా లని ఆదేశించారు. నీటి వృధాకు ఆస్కారం లేకుండా, అందుబాటు లో ఉన్ననీటి వనరులు పూర్తిస్థాయిలో సద్విని యోగం అయ్యేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. ఇదిలాఉండగా, ఆయా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు, భవిత కేంద్రాల నిర్మా ణాలు తదితర వాటి పనులలో వేగం పెంచాలని కలెక్టర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదే శించారు.నిర్ణీత గడువు లోపు పనులు పూర్త యేలా ఎం.ఎస్.ఓలు, విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ఆయా శాఖలకు సంబంధించి హైకోర్టు కేసుల విషయంలో కౌంటర్లను సకాలంలో ఫైల్ చేయాలని, ఈ కేసుల విషయంలో చేపట్టిన చర్యలను వివరిస్తూ వెంటదివెంట తనకు నివేదికలు పంపాలని అధికారులను ఆదే శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు లో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగా అర్హత కలిగిన వారికి లబ్ది చేకూరేలా చూడాలని, ఫిర్యాదు లకు అవకాశం లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఇళ్ళ మంజూరీలో, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటా యింపులో అవకత వకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటా మని, విజిలెన్స్ విచారణ జరిపిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓసాయన్న, వివి ధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ భీమనపల్లి శేఖర్ గుండెపోటుతో మృతి

-యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెలమకన్నే గ్రామంలో శేఖర్ భౌతికయానికి నివాళులర్పించిన డియూడబ్ల్యూజే, ఐజేయు నేతలు



రంగారెడ్డి, (డీకే చాటింపు) ప్రజాశక్తి, సూర్య దినపత్రికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లో జర్నలిస్టుగా పనిచేసినటువంటి భీమనపల్లి శేఖర్ గుండెపోటుతో ఆదివారం రాత్రి ఆకస్మిక మృతి. శేఖర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జే కిషన్(రాధా కిషన్), జిల్లా సంయుక్త కార్యదర్శి గొల్లంపల్లి ఆంజనేయులు, ట్రెజరర్ శశిపాల్ రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు బాణాల మధుసూదనాచారి, చాపల శ్రీనివాస్, నర్రి రమేష్, దేవయ్య తదితరులు శేఖర్ భౌతిక్యంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. భవిష్యత్తులో శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని ఐజేయు నేతలు భరోసా కల్పించారు.

మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి:ఎస్ఎఫ్ఐ డిమాండ్...

-విద్యార్థులకు అందాల్సిన భోజనం,స్నాక్స్ ఎక్కడికి వెళ్తున్నాయి..?

-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఓ వినతి పత్రం అందజేత...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన భోజనం, వసతి,ఇతర సౌకర్యాల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో సగానికి పైగా విద్యార్థులు ప్రతిరోజూ ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న పరిస్థితి ఎందుకు ఏర్పడుతుందో అధికారులు పరిశీలించాలని కోరారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతి,భోజన సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా విద్యార్థులు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి రావడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉదయం,సాయంత్రం అందించాల్సిన స్నాక్స్,ఇతర ఆహార పదార్థాలు ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కేటాయిస్తున్న నిధులు, సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుతున్నాయా లేదా అనే విషయాలను అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల వాస్తవ హాజరు,ఆన్‌లైన్ అటెండెన్స్, ఆహార నిల్వలు,సరఫరా రికార్డులు,భోజన బిల్లులను పరిశీలించాలని,విద్యార్థుల నుంచి నేరుగా వివరాలు సేకరించాలని కోరారు. అలాగే పాఠశాలలో భోజనం నాణ్యత,తాగునీరు, పారిశుద్ధ్యం,వసతి సౌకర్యాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కులు, సంక్షేమం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

బీసీల జనగణ లో బీసీల కాలం చేర్చాలని భారీ నిరసన

అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం



హైదరాబాద్,(డీకే చాటింపు) ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం ఓబీసీల రిజర్వేషన్ గురించి అంబర్పేట జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర నిరసన వ్యక్తము చేయడం జరిగినది. ఈ కార్యక్రమము బీసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు మహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని బీసీల జనగణ లో బీసీల కాలం లేనందున అందున చేర్చాలని ఈరోజు నిరసన వ్యక్తము చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కులక చర్ల శీను శ్యాంకుర్మా విక్రమ్ గౌడ్ రాజీవ్గౌడ్ భాస్కర్ సంధ్యారాణి తారకేశ్వరి అధికార ప్రతినిధి కస్తూరి శ్రావణి శేఖర్ సాగర్ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ జై బీసీ

ప్రజావాణి అర్జీలకు

అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్



జనగామ నవంబర్ 2 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో కలిసి ఆయన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.అదే విధంగా పెండింగ్ లో గల ఆర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 221 దరఖాస్తులను స్వీకరించారు.ఈరోజు ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాలను అధికారులు వివరించారు.రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన మల్ రెడ్డి నారాయణమ్మ,తనకు ఒక ఎకరం నాలుగు గుంటల భూమి ఉందని,టీఓబీలో ఆగి ఉందని,తమ వారసుల పేరు మీదకు విరాసత్ ఎక్కేటట్లు చేయగలరని విజ్ఞప్తి చేస్తూ అర్జీని సమర్పించారు.ఘనపూర్ (స్టేషన్) మండలం, ఇప్పగూడెం గ్రామానికి చెందిన కరాజుల ధర్మారెడ్డి అక్రమంగా కొందరు తన భూమి ఆర్ఓఆర్ పట్టా చేసుకున్నారని ఆ అక్రమ పట్టాలను రద్దు చేసి, రికార్డులో తమ పేరుకు సరిచేసి పాస్ పుస్తకం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. జఫర్ గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన రైతులు ఆకేరు చెక్ డ్యాం నుంచి పక్క గ్రామానికి చెందిన కొంత మంది అక్రమంగా మోటార్లు ఏర్పాటు చేసి, పైపులైన్ల ద్వారా నీటిని తరలించుకుంటూ ప్రజా నీటిని దుర్వినియోగం చేస్తున్నారని, అక్రమ మోటార్లు, పైపులైన్లు తొలగించి, ప్రజా వనరును పరిరక్షించి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ దరఖాస్తును సమర్పించారు.పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన పేరం మహేందర్ తమ ఇంటి స్థలం ప్రహారీ గోడకు ఆనుకొని పెద్ద చింత చెట్టు కలదని చెట్టు కొమ్మలు మొత్తం ఇంటి స్థలంలోకి వంగి ఉందని దీని వల్ల కోతుల బెడద ఎక్కువగా ఉందని ఈ మేరకు చెట్టు కొమ్మలు తొలగించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తును సమర్పించారు. జనగామ మండలం, శాతాపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేష్, తన ఒక ఎకరం 22 గుంటల భూమికి 2012 వరకు పహాణి వచ్చిందని, ఇప్పుడు రావడం లేదని, పహాణి తిరిగి నమోదు చేయగలరని కోరుతూ దరఖాస్తును సమర్పించారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ, సీపీఓ,ఎన్ ఈ ఎన్పీడీసీఎల్, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కొలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలోబీజేపీ మహా పాదయాత్రకు తరలి వెళ్లిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



మహేశ్వరం, (డీకే చాటింపు) ప్రజాతీర్పును గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం, రాజ్యాంగబద్ధమైన సంస్థల గౌరవాన్ని కాపాడడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్రలో మీర్పేట్ 60వ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు 10 కార్స్, బస్సులలో ర్యాలీతో అమిత్ ష పాదయాత్రకు కోలన్ శంకర్ రెడ్డి బీజేపీ కో ఆప సెల్ తెలంగాణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మహా పాదయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో కొలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా కార్యకర్తలు మహా పాదయాత్రలో పాల్గొనేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొలను శంకర్ రెడ్డి బీజేపీ పార్టీ జెండాను ఊపి మహా పాదయాత్రకు వెళ్లే కార్యకర్తల బృందాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ జెండాలు నినాదాలు చేస్తూ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు.ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాతీర్పు అత్యంత కీలకమని, రాజ్యాంగబద్ధమైన సంస్థల పట్ల గౌరవం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ అంశాలపై బీజేపీ చేపట్టిన మహా పాదయాత్రలో మీర్పేట 60వ డివిజన్ నుంచి నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భాగస్వాములు కావడం సంతోషకరమని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతున్నారని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె సోమేశ్వర్, జై కాంత, పెద్ద సురేష్, జి సురేష్ , వి గోపి, స్వప్న , ప్రభాకర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, బుజ్జి, త్రినాథ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా నాయకులు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం లో 37 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు):నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమ వారం ప్రజావాణి లో 37ఫిర్యాదులు వచ్చా యనిపోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య తెలి పారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబందిత అధికారులకు కమిష నర్ పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులనుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరి యు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించు కునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండి సన్నీ యాదవ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహా పడిపూజ

కర్మన్‌ఘాట్ శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో వైభవంగా నిర్వహించిన మహా పడిపూజలో పాల్గొన్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.



ఎల్బీనగర్ (డీకే చాటింపు) .బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండి సన్నీ యాదవ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సామరస్యం, ఐక్యత వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి.. టి ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి....



బెల్లంపల్లి (డికే చాటింపు) రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉ పాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగాఎంజేపీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను సందర్శించి వారితో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, గెస్ట్ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ముఖ్యంగా గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు అడ్మిషన్లు చేయాలనే ఒత్తిడి తగ్గించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులకు డిఏలు పిఆర్సి వెంటనే మంజూరు చేయాలని పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా గురుకులాల్లో, కేజీబీవీలు,మోడల్ స్కూల్ లలో కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి కల్పించాలని, ప్రతి గురుకులానికి ఇద్దరూ హెల్త్ ఆఫీసర్లను నియమించాలని కూడా ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రాజావేణు మండల ప్రధాన కార్యదర్శి బి. కిరణ్ పాల్గొన్నారు.

21వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు): సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే ననిగత 21 రోజులుగా సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఈరోజు వినోద్ నెంబర్ బారసాలలో ఎన్హెచ్ఎం అని నిరసన తెలిపారు.ప్రజారోగ్యంపై ముఖ్యం గా నగర ప్రాం తాలలో గర్భిణీ స్త్రీలు శిశువులు సరియైన టీకాలు అందక ఇక్కట్లు ఎదుర్కొంటునారని అయినా ప్రభుత్వం కు చలనం లేకపోవడం అట్లా వివిధ సంఘాల వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకు శంగా వ్యవహరించడం బాధాకరమని వెంటనే సమస్యలు పరిష్క రించి ఉద్యోగుల బాధలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉ ద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయమని జేఏసీ నాయకులు మురళి వెంకటేష్ తరుణ్ పుష్ప తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం,నవంబర్,3, 2026

అరేబియా తీరాన ఆధ్యాత్మిక అజేయ దీప్తి...

అరేబియా సముద్ర అలలతో నిత్యం మ్రోగిపోతూ, భారతీయ ఆధ్యాత్మిక చైతన్యానికి శాశ్వత చిహ్నంగా నిలిచిన గుజరాత్ రాష్ట్రం లోని ప్రభాస్ పటణం సోమనాథ్ క్షేత్రం దేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఆద్య జ్యోతిర్లింగంగా పూజలందుకుంటున్న సోమనాథ్ ఆలయం కేవలం భక్తి క్షేత్రం మాత్రమే కాదు; అది భారతీయుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, నాగరికత సహనశక్తికి ప్రతీక. ఎన్నో విదేశీ దండయాత్రలు, దోపిడీలు, విధ్వంసాలు ఎదురైనా తిరిగి తిరిగి లేచి నిలబడిన ఈ దేవాలయం భారతదేశ చరిత్రలో "అజేయ ఆధ్యాత్మిక శక్తి"గా గుర్తింపు పొందింది. స్వాతంత్ర్యానంతరం ఈ ఆలయ పునర్నిర్మాణాన్ని దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించడం, ఇప్పుడు 75 సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆలయాన్ని సందర్శించడం మరోసారి సోమనాథ్‌ను జాతీయ చర్చాంశంగా మార్చింది.సోమనాథ్ ఆలయ చరిత్ర పురాణ కాలం నుంచి ప్రారంభమవుతుంది. చంద్రుడు తన అత్తమామ అయిన దక్ష ప్రజాపతి శాపంతో కాంతిని కోల్పోయినప్పుడు ఈ క్షేత్రంలో పరమశివుని ఆరాధించి శాప విమోచనం పొందాడని శివ పురాణం, స్కాంద పురాణం, భాగవతం వంటి గ్రంథాలు వివరిస్తున్నాయి. "సోముడు" అంటే చంద్రుడు, "నాథుడు" అంటే పరమేశ్వరుడు. అందుకే ఈ క్షేత్రానికి "సోమనాథ్" అనే పేరు వచ్చింది. హిందూ సంప్రదాయంలో ఈ క్షేత్రానికి అత్యంత పవిత్ర స్థానం ఉంది. చరిత్రకారుల అంచనాల ప్రకారం సోమనాథ్ ఆలయం తొలి నిర్మాణం ప్రాచీన భారత కాలానికే చెందుతుంది. అనంతరం మౌర్యులు, చాళుక్యులు, ప్రతిహారులు, సోలంకీ రాజులు ఆలయాన్ని విస్తరించి మహత్తర శిల్పకళా సంపదగా తీర్చిదిద్దారు. సోమనాథ్ ఆలయం చరిత్రను పరిశీలిస్తే అది విదేశీ దండయాత్రలకు ప్రతిఘటించిన భారతీయ ఆత్మగౌరవ చరిత్రగా కనిపిస్తుంది. క్రీస్తు శకం 1025లో గజనీ మహ్మద్ భారీ సైన్యంతో సోమనాథ్‌పై దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేశాడు. చరిత్రకారుల వివరాల ప్రకారం ఆలయంలో అపారమైన బంగారం, వెండి, రత్నాలు, వజ్రాలు నిల్వ ఉండేవి. గజనీ దాడాపు వేలాది ఒంటెలపై సంపదను తరలించాడని పాత వృత్తాంతాలు పేర్కొంటాయి. అయితే ఆలయం పూర్తిగా నశించలేదు. కొద్ది కాలానికే భక్తులు, స్థానిక రాజులు మళ్లీ పునర్నిర్మాణం చేపట్టారు. తర్వాత అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాధిపతులు, మొఘల్ దండయాత్రలు, చివరకు ఔరంగజేబు కాలంలో కూడా ఆలయం విధ్వంసానికి గురైంది. అయినప్పటికీ ప్రతి సారి సోమనాథ్ తిరిగి నిలిచింది. ఇదే ఈ క్షేత్ర విశిష్టత.స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయ, సాంస్కృతిక చరిత్రలో సోమనాథ్ పునర్నిర్మాణం ఒక మహత్తర ఘట్టంగా నిలిచింది. దేశ సమైక్యతకు శిల్పిగా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1947లో జూనాగఢ్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన తర్వాత సోమనాథ్‌ను సందర్శించారు. అప్పటికి ఆలయం శిథిలావస్థలో ఉండేది. ఆ దృశ్యాన్ని చూసిన పటేల్ "సోమనాథ్ పునర్నిర్మాణం భారత జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీక కావాలి" అని ప్రకటించారు. ప్రభుత్వ నిధులతో కాకుండా ప్రజల విరాళాలతో ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కేంద్ర మంత్రి కేఎం మున్షీ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్ తదితరులు కూడా ఆర్థిక, పరిపాలనా సహకారం అందించారు. 1951 మే 11న సోమనాథ్ ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ స్వయంగా హాజరై ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంఘటన స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అత్యంత చారిత్రక పరిణామంగా నిలిచింది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు చరిత్రకారులు పేర్కొంటారు. లౌకికవాద దేశంలో రాష్ట్రపతి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొనడం సరికాదని ఆయన భావించినట్లు చెప్పబడింది. అయినప్పటికీ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. "సోమనాథ్ పునర్నిర్మాణం కేవలం దేవాలయ నిర్మాణం కాదు; విదేశీ దండయాత్రలతో దెబ్బతిన్న భారతీయ ఆత్మవిశ్వాస పునరుద్ధరణ" అని ఆయన చారిత్రక ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పటి భారతీయ సమాజంలో గొప్ప చైతన్యాన్ని కలిగించాయి.ప్రస్తుతం ఉన్న సోమనాథ్ ఆలయం చాళుక్య శైలిలో అద్భుతంగా నిర్మించబడింది. ఆలయ శిఖరం సుమారు 155 అడుగుల ఎత్తులో నిలిచి దూరం నుంచే భక్తులను ఆకర్షిస్తుంది. శిఖరంపై ప్రతిష్ఠించిన కలశం బంగారు తేజస్సుతో మెరిసిపోతుంది.



గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు డ్రైవ్‌కు విశేష స్పందన

(డీకే చాటింపు,కాచిగూడ): రాబోయే శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ బర్కత్‌పురా లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు డ్రైవ్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది.బీఆర్ఎస్ బర్కత్‌పురా డివిజన్ ఇంచార్జి డాక్టర్ బి. శిరీష ఓంప్రకాశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ బద్దుల ఓంప్రకాశ్ యాదవ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. శేష్ నారాయణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన సాధనమని స్పష్టం చేశారు. డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, చైతన్యవంతమైన సమాజ నిర్మాణంలో పట్టభద్రుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.డాక్టర్ శిరీష, డాక్టర్ ఓంప్రకాశ్ యాదవ్ మాట్లాడుతూ... స్థానిక పట్టభద్రులకు ఓటరు నమోదులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ఫారాలు నింపడం



నుండి ఆన్‌లైన్ అప్‌లోడ్ వరకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు ఆర్.ఎల్.వి. ప్రసాద్, డాక్టర్ విజయ్ మోహన్, డాక్టర్ బసవరాజ్, పిల్లి యాదయ్య, సి. శ్రీకాంత్, రాఘవేంద్ర కులకర్ణి, మొలుగు చంద్రశేఖర్ రెడ్డి, డి. రాజ్‌కుమార్, కుర్రి కిరణ్, కే. శ్రవణ్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నివాసితులు, పట్టభద్రులు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పిసీసీ చీఫ్ కు అభినందనలు



(డీకే చాటింపు,హైదరాబాద్): ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఇండి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమానికి దేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి భారీగా జనసమీకరణ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని జాతీయ కాంగ్రెస్ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మహేశ్ కుమార్ గౌడ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,మాజీ విప్ అనిల్ కుమార్,మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్, ఆకుల లలిత, నూడ చైర్మన్ కేశ వేణు,సీనియర్ నాయకులు రత్నాకర్, ఎఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్,రాష్ట్ర మాజీ యూత్ ఉపాధ్యక్షులు గోపి, పర్వేజ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రాకర్స్ విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డికె చాటింపు): నిజామాబాద్ జిల్లా పాలిటెక్నిక్ క్రాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు హోల్ సెల్ షాపుల యాజమాన్యాలతో సోమవారం ఉదయం 11 గంటలకు నిజామా బాద్ పోలీస్ కమిష నరేట్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సమీక్ష సమావేశం నిర్వహిం చారు. బాణసంచా విక్రయాలు నిర్వహించే ప్రతి షాపు యాజమా న్యం ప్రభుత్వం నిర్దేశిం చిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ,సంబంధిత శాఖల నుంచి అవసరమైన లైసెన్సులు పొందిన తర్వాతే విక్రయాలు చేపట్టాలని స్పష్టం చేశారు.షాపుల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని , అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచు కోవాలని , విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశా ల్లో ఎక్కడా అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరిం చారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా విక్రయాలు నిర్వహిం చినా , భద్రతా ప్రమా ణాలు పాటించక పోయినా సంబంధిత షాపు యాజమాన్యా లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.

షాపు వద్ద ఉండవ లసిన నిబంధనలు

– లైసెన్స్ కాపీ దుకాణం ముందు కనిపించేలా ఉండాలి,అగ్నిమాపక యంత్రాలు , ఇసుక బకెట్లు2 ,నీటి బకెట్లు2

పొగ త్రాగడం నిషేధం - NOSMOKING బోర్డు ఏర్పాటు చేయాలి నిషేధించబడినవి

– దుకాణంలో పొగ త్రాగడం , అగ్గిపుల్ల , లైటర్ , వంట చేయడం



పూర్తిగా నిషేధం, 18 సంవత్సరాల లోపు పిల్లలకు బాణాసంచా అమ్మకూ డదు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు దుకాణం మూసి వేయాలి.దుకాణం దగ్గర టపాసులు కాల్చి చూపించ కూడదు. అత్యవసర సంప్రదింపులకు పోలీస్ – 112 / ఫైర్ – 101కు సంప్రదిం చాలి.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రథమ ప్రాధాన్యత అని , వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరిస్తూ సురక్షిత వాతావరణంలో వ్యాపార కార్యక లాపాలు నిర్వహించా లని పోలీస్ కమిషనర్ గారు సూచించారు. నిజామా బాద్ ఏసిపి ప్రకాష్ , నిజామాబాద్ టౌన్ సిఐ సత్యనారా యణ , నిజామాబాద్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి , నిజామాబాద్ టౌన్ 1 ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్, 2 టౌన్ ఎస్సై యాదగిరి గౌడ్, 3 టౌన్ ఎస్ఐ హరి బాబు 4 టౌన్ ఎస్సై 2 సాయన్న, 5 టౌన్ ఎస్ఐ సునీల్ మరియు పాలిటెక్నిక్ క్రాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పేట సంతోష్,సెక్రెటరీ పసుమర్తి ప్రవీణ్, క్యాషియర్ బొంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (డీకే చాటింపు): ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీ కృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమ స్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా వాణి తో పాటు, సీ.ఎం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపు తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు వారి వినతులపై చేపట్టిన చర్యల గురిం చి సహేతుక వివరణ లతో లిఖిత పూర్వకం గా సమాచారం తెలియజేయాలని, వివరాల ను వెంటది వెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్దేశిత ధరలకు బియ్యం విక్రయాల అవుట్ లెట్‌ను ప్రారంభించిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (డీకే చాటింపు): అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుప కూడదని సూచించా రు. ఈ నిబంధనలను పాటించ కుండా ప్రజలపై ధరల భారం మోపే వారిని ఎంత మాత్రం ఉపేక్షించ బోమని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా గజానన్ రైస్ మిల్ ఇండస్ట్రీ వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ గంజ్ కమాన్ గోశాల రోడ్ కు ఆనుకుని ప్రజల సౌక ర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమ వారం లాంఛనంగా ప్రారంభించారు. బీ.పీ.టీ, హెచ్.ఎం.టీ తదితర రకాల బియ్యంను ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే మరికొంత తక్కువ ధరకే విక్రయాలు జరిపేలా ముందుకు రావడం పట్ల కలెక్టర్ గజానన్ ఇండస్ట్రీస్ యాజమా న్యాన్ని అభినందించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థి తుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మాన వతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిం దని అన్నారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన జరిపేం దుకు వీలుగా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధి కారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. తనిఖీల కోసం వచ్చే బృందాల కు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించా లని



సూచించారు. నిర్ణీత ధరల కంటే అధిక రేట్లకు విక్ర యాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ వెల్లడించారు. కాగా, 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బీ.పీ.టీ స్టీమ్ రైస్ బ్యాగ్ ను రూ. 1510 లకు, హెచ్.ఎం.టీ రకం బియ్యం బస్తా రూ. 2030 చొప్పున అవుట్ లెట్ ద్వారా విక్రయాలు జరుపు తామని గజానన్ ఇండస్ట్రీస్ నిర్వాహ కులు హితెన్ భిమాని తెలిపారు. ఆధార్ కార్డును పరిశీలిస్తూ ఒక కుటుంబానికి నెలకు 26 కిలోలతో కూడిన ఒక బియ్యం బస్తా మాత్రమే విక్ర యించేలా ఏర్పాట్లు చేశామని, దీనివల్ల ఏకమొత్తంలో కొను గోళ్లకు ఆస్కారం లేకుండా అందరికీ నిర్ణీత ధరకు బియ్యం అందాలనే సదు ద్దేశ్యంతో ఆధార్ కార్డు విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో కమల్ కిషోర్, ప్రియాన్ భిమాని, రవీష్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం:మంత్రి పొంగులేటి



(డీకే చాటింపు,హైదరాబాద్): రెవెన్యూ, అటవీ (ఫారెస్ట్) భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.సోమవారం సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు మరియు సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రెండు విభాగాల సరిహద్దు వివాదాల వల్ల సామా న్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని. రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు.రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని , ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సహాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలని సూచించారు.శాస్త్రీయంగా సరిహద్దులను నిర్ధారించడం ద్వారా భవిష్యత్తులో తిరిగి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా శాశ్వతంగా తెరపడుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్‌మెంట్,భూ రికార్డుల శాఖ ద్వారా ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు అమలు చేస్తోందని వెల్లడించారు.భూ రికార్డులలో పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పట్టుదలతో పనిచేసి దశాబ్దాల నాటి భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని మంత్రి సూచించారు. ఈ సర్వేకు క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజలు సహకరించాలనిసూచించారుజిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో కమిటీలను ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సర్వే,సెటిల్‌మెంట్ కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పిసిసిఎఫ్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో విషాదం : పీఏసీఎస్ డైరెక్టర్ ఆత్మహత్య



జనగామ/బచ్చన్నపేట నవంబర్ 2డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ వ్యవసాయ బావి వద్ద ఉరి వేసుకోని మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.మృతుడికి భార్య,ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.లక్ష్మణ్ గౌడ్ మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఆకస్మిక సంఘటన తో గ్రామంలో వారి కుటుంబంలో విషాదం నెలకుంది.

మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది -నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన బాలకృష్ణ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అండగా నిలిచింది. పోలీస్ వెల్ఫేర్ నిధి నుంచి మంజూరైన రూ. 15 వేల పరిహార చెక్కును సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మృతుడి భార్య భవానికి అందజేశారు. కొత్తపల్లి మండలం గోకుల్ నగర్‌కు చెందిన బాలకృష్ణ నారాయణపేట జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహించారు.ఆయన ఆకస్మిక మరణంతో భార్య భవాని,ముగ్గురు చిన్నారులు కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాలకృష్ణ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖకు సేవలందించిన సిబ్బంది కుటుంబాలకు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ఆపద సమయంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐ శివ శంకర్ పాల్గొన్నారు.



ఆరుతడి పంటలు వేయ మంటున్న ప్రభుత్వం

విత్తనాలు రైతులకు అందించాలి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు):ఎలినినో నేపథ్యంలో వరికి బదులు ఆరు తడి పంటల వైపు రైతులు వెళ్లాలని చెప్తున్నా ప్రభుత్వం వాటి విత్తనాలు సరి పడ రైతులకు అందిం చాలని AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సోమవారం ఏఐకే ఎంఎస్ నిజామాబాద్ డివిజన్ కార్యవర్గ సమావేశం సాయి నగర్ లో నిర్వహిం చామని వారన్నారు. ఈ సమావేశానికి హాజరైన భూమయ్య మాట్లాడుతూ ఆరుతడి పంటలైన పొద్దుతిరు గుడు, మొక్కజొన్న, జొన్న మినుములు, పెసర్లు ఆవాలు, కుసుమలు తదితర పంట లకు విత్తనాలను తెలంగాణ విత్తనాభి వృద్ధి సంస్థ ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా మిగతా రైతులకు 80% సబ్సిడీతో అందించాలని వారన్నారు. విత్తనాలు ఇవ్వడమే కాకుండా ఈ పంట లకు మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్ రుణాల వడ్డీ మాఫీ చేసి రుణాలను రీ షెడ్యూల్ చేయాలని వరన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకుగాను, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారికి సలహాలు సూచనలుఇస్తూ వారి ని ప్రోత్సహించాలని వారు కోరారు. జిల్లాలలో కరువు మండలాలుగా ప్రక టించిన 18 మండలా లలోని రైతులకు కరువు నివారణ చర్యలు చేపట్టాలని పంట నష్టపోయిన రైతులకు నష్ట పరి హారం ఎకరాకు 25వేల రూపాయలు అందిం చాలని ఉపాధి కూలీల



పని దినాలు విస్తరించి 200 రోజుల పనులు కల్పించి రోజుకు రోజు కూలి 700 రూపాయ లు చెల్లించాలని వారు కోరారు. కరువులో రైతులను, ప్రజలను ఆదుకోవడానికి గానూ రేషన్ షాపులో ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యానికి బదులు 10 కిలోలు అందించి, నిత్యవసర సరుకులైన పప్పులు, మంచి నూనె, చింతపండు, కారం తదితర 12 రకాల వస్తువులను అందిం చాలని వారు కోరారు. పశుగ్రాస నివారణకు గాను గడ్డి విత్తనాలు దానాలను 80% సబ్సిడీపై రైతులకు అందించి పాడి పశువు లు గొర్రె,మేక రైతులను ఆదుకోవాలని వారి కోరారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయరెడ్డి, డివిజన్ కార్యదర్శి దేవదత్ బన్న,అగ్గు చిన్నయ్య , జి గంగాధర్,ర్యపని గంగాధర్ బి గంగాధర్ లు పాల్గొన్నారు.

కదం తొక్కిన కేబుల్ టీవీ జర్నలిస్టులు

ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట ధర్నా

(డీకే చాటింపు,హైదరాబాద్): కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళ పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న అణిచివేత వైఖరికి నిరసనగా అనేకమంది కేబుల్ చానళ్ళ జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార భవన్ ఎదుట సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తెలంగాణ కేబుల్ చానల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టులు ఐఅండ్ పీఆర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కమీషనర్ రావాలని పట్టుపట్టిన కేబుల్ చానళ్ళ నిర్వహకులు,జర్నలిస్టులు ఒక్కసారిగా పోలీసుల వలయాన్ని చేదించుకొని కార్యాలయంలోకి దూసుకెళ్ళారు. కమీషనర్ చాంబర్ ముందు బైఠాయించి నినాదాలు చేస్తున్న జర్నలిస్టులను పోలీసులు బలవంతంగా బయటకు తరలించారు. అంతకుముందు ధర్నాలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, కేబుల్ చానళ్ళ పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుచిత వైఖరిని ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక ఏళ్ళుగా నడుస్తున్న కేబుల్ చానళ్ళకు ఐపీ చానళ్ళ పేరుతో అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. చిన్న పత్రికలను, కేబుల్ చానళ్ళ సంఖ్యను కుదించాలనే కుట్రలో భాగంగానే ఇటీవల ఇంటర్నెట్ ప్రోటోకాల్(ఐపీ) నెట్వర్క్ ద్వారా నడుస్తున్నాయనే సాకుతో అనేక కేబుల్ చానళ్ళకు, వాటిలో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. అక్రెడిటేషన్ కార్డుల జారీలో అనేక అవకతవకలు జరిగాయని, లక్షల రూపాయల పెట్టుబడితో నడుపుతున్న అసలైన కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అనర్హులకు ఇచ్చారని వారు ఆరోపించారు. కేబుల్ చానళ్ళకు గతంలో జిల్లాకు నాలుగు కార్డులు, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఉండగా వీటిని సగానికి తగ్గించారని అన్నారు. కేబుల్ చానళ్ళకు ఒకవైపు ప్రభుత్వం నుంచి ఎటువంటి అడ్వర్టయిజ్మెంట్లు, ఇతర సబ్సిడీలు గానీ లేకపోవడం, మరోవైపు కనీసం అక్రెడిటేషన్ కార్డులు కూడా లేకపోవడం వల్ల అనేక చానళ్ళు మూతపడే పరిస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిజం వృత్తి పై ఆధారపడి ఎన్నో



ఏళ్ళుగా కేబుల్ చానళ్ళు నడుపుతున్న వేలాది మంది జర్నలిస్టులను ప్రభుత్వం రోడ్డున పడేస్తుందని ధ్వజమెత్తారు.రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రభుత్వం జర్నలిస్టులకు 44 వేలకు పైగా అక్రెడిటేషన్లు ఇస్తుందని చెప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...ఇప్పటి వరకు ఎన్ని అక్రెడిటేషన్లు ఇచ్చారు, ఎవరికి ఇచ్చారు, కేబుల్ చానళ్ళకు ఎన్ని ఇచ్చారో వెల్లడించాలని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న కేబుల్ చానళ్ళకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా న్యాయ బద్దంగా అక్రెడిటేషన్లు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో చిన్న పత్రికలు, కేబుల్ ఛానళ్ళ పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూడడం సరైంది కాదని, ఐపీ ఛానళ్ళ పేరుతో కేబుల్ చానళ్ళను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకొని అన్ని కేబుల్ చానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్, టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎం. రవికుమార్,గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, కేబుల్ చానళ్ళ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మరణంలో ఇద్దరు అందులకి

చూపునిచ్చిన మాతృమూర్తి ఆడెపు వజ్రమ్మ...



బెల్లంపల్లి (డికే చాటింపు)కాసిపేట మండలం దేవపూర్ గ్రామానికి చెందిన ఆడెపు వజ్రమ్మ(65) అనారోగ్యంతో మరణించగా నేత్రదాత బంధువులు ఆడెపు వెంకన్న, ఆడెపు గణేష్ మరియు జనహిత సేవా సమితి ప్రచార కార్యదర్శి నేత్రదాన కమిటీ బాద్యులు డోలి సుకుమార్ వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించగా పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నేత్రదానం లో భాగంగా కార్నియా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ఆడెపు వజ్రమ్మమృతి బాధాకరమని పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు వారి భర్త ఆడెపు ఉప్పలయ్య, కుమారులు ఆడెపు రాజు, రాయమల్లు, కుమార్తె రజిత కోడళ్ళు, అల్లుడు, మనుమలు, మనుమరాండ్లు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని వీరి స్ఫూర్తితో దేవాపూర్ ప్రాంతంలో ప్రజలందరూ మరణానంతరం నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. ఈ నేత్రధాన కార్యక్రమం కొరకు సహకారం అందించిన నేత్రదాత కుటుంబ సభ్యులు మరియు ఆడెపు వెంకన్న ,ఆడెపు గణేష్ జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రచార కార్యదర్శి నేత్రదాన కమిటీ బాధ్యులు డోలి సుకుమార్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు వారి సర్టిఫికెట్ అందజేసారు.

టొరెంట్ లో ఘనంగా హాలోవీన్ పార్టీ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు): హాలోవీన్ పార్టీ ప్రపంచంలోని పలు దేశాలలో అంతేకాకుండా ఇండియాలో కూడా ప్రత్యేకంగా అక్టోబర్ 3 1 న నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కెనడాలోని కరెంట్ లో ఇంటింటిని ప్రత్యేకంగా అలంకరించి విచిత్ర వేషధారణతో అతిథులను ఇంట్లోకి ఆహ్వానిస్తారు. వారి దీవెనలు ఉంటే పూర్వీకులు కుటుంబ సభ్యులు క్షేమంగా ఉంటారని నమ్ముతారు. అదే స్ఫూర్తితో అనాదిగా విచిత్రమైన లేదా భయానకమైన వేషధారణలు (కోస్ట్యూమ్స్) వేసుకుని, దెయ్యాలు లేదా అద్భుతమైన పాత్రల రూపంలో జరుపుకునే ఒక సాంస్కృతిక వేడుక విందు జరుపు కుంటున్నారు. హాలోవీన్ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం జరుపుకునే పండుగ. దీన్ని పూర్వం 'ఆల్ హాలోస్ ఈవ్' అని పిలిచేవారు. విందు లేదా వేడుక, కాగా హాలోవీన్ పండుగ సందర్భంగా నిర్వహించే ప్రత్యేకమైన కాస్ట్యూమ్ (వేషధారణ) పార్టీ. ఈ పార్టీలో ముఖ్య మైన అంశాలు: విచిత్ర వస్త్రధారణ భయానకమైన దెయ్యాలు, పిశాచాలు లేదా సూపర్ హీరోల వేషాలు ధరించడం. ట్రిక్-ఆర్-ట్రీటింగ్ పిల్లలు ఇళ్ల వెంట తిరిగి మిఠాయిలు అడగడం చేస్తుంటా రు.గుమ్మడికాయల అలంకరణ గుమ్మడి కాయలను భయానక ముఖాల ఆకారంలో చెక్కడం అలంక రించడం చేశారు. టొరెంట్ లోని డౌన్ టౌన్ లో భారతీయులకు విశేషంగా ఆకట్టుకుంది. చిన్నపిల్లలను తీసుకొని ముస్తాబు అయిన ఇళ్లకు వెళ్లడం జరిగింది. చిన్నపిల్లలకు చాక్లెట్లు మిఠాయిలు పంచి పెట్టారు.

కోదండ రామాలయంలో ఘనంగా కళ్యాణోత్సవం

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డికే చాటింపు):నిజామాబాద్ నగరంలోని న్యాల్కల్ రోడ్ లోపల శ్రీ కోదండ రామాలయంలో ప్రతి పుష్యమి నక్షత్రం రోజు సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహి స్తున్నారు. ఆదివారం నిర్వహించిన కళ్యాణం లో నంగునూరు మహేష్ ప్రవళిక కళ్యాణ జాతర వ్యవహరించారు. ఈ రామాలయంలో జరిగే కళ్యాణోత్సవంలో పాల్గొని తమకున్న కోరికలను తీర్చుకోవాలని అలాగే ప్రతి కుటుంబానికి మంచి జరుగుతుందని ఆలయ నిర్వాహకులు మూడు శ్రీనివాస్ దంపతులు తెలిపారు. అంతేకాకుండా కళ్యాణం రోజు అన్నదానం కూడా చేస్తున్నట్లు వివరించారు. నగరంలోని అయోధ్య నగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు కళ్యాణంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ ఆలయంలో మూడ సరోజన బాలయ్య దంపతులు అనాదిగా పూజలు నిర్వహిస్తూ ఆలయ నిర్వహణ బాధితులు, అంతేకాకుండా చేసి జీవితం ఆలయానికి అంకితం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో శివాలయం ఆంజనేయ స్వామి టెంపుల్ కూడా ఉన్నాయి. భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతుంది. కళ్యాణం లో పాల్గొనే దంపతులు 21 వందలు చెల్లించి నట్లయితే దంపతులకు అవకాశం ఇస్తామని తెలిపారు.



ఇంటెలిజెన్స్ ఎస్ఐ కృష్ణారెడ్డి పదవీ విరమణ





నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు):నిజామాబాద్ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ఎస్సై వంగల కృష్ణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం రోజు ఘనంగా నిర్వహిం చారు. రిటైర్మెంట్ మహోత్స వం, నిజామాబాద్ రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ శ్రీ డి. రఘు చందర్ ఆధ్వర్యంలో ఇంటలిజెన్స్ ఆఫీస్ నిజామాబాద్ రీజియన్ నందు జరుపబడింది. ఎస్ఐ కృష్ణారెడ్డిని శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. నిజామాబాద్ కామారెడ్డి జోనల్ ఇంటెలిజెన్స్ స్టాఫ్ అందరు పాల్గొనడం జరిగింది.

వైభవంగా రఘు ప్రేమ తీర్థుల జయంతి ఉత్సవాలు

-స్వామివారికి ప్రత్యేక పూజలు... -విద్వాన్ ప్రహల్లద కృష్ణ మూర్తి ఆచార్యుల ప్రవచనాలు...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దేవాలయంలో సోమవారం రఘు ప్రేమ తీర్థుల166 వ, జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహాచారి మంత్రో చ్చారణాలతో మూలవిరాట్ విగ్రహానికి సుప్రభాతసేవా,నిర్మల్యం, పంచామృత అభిషేకం,మహా అలంకరణ,తులసి అర్చన, మహా నైవేద్యం కార్యక్రమాలు జరిగాయి.ఈసందర్భంగా విద్వాన్ ప్రహల్లద కృష్ణ మూర్తి ఆచార్యులు ఆధ్యాత్మి క ప్రవచనం చేస్తూ రఘుప్రేమ తీర్థుల మహిమలను కొనియాడారు.ప్రతిఒక్కరు సన్మార్గంలో నడుచుకోవాలని నిత్యం భగవంతుని ధ్యానించాలని అన్నారు. అనంతరం లక్ష్మి శోభన భజన మండలి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఓలలాడించాయి. అనంతరం పల్లకి సేవా రథోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర స్వామి సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో కోతుల బెడద నివారించాలని

కమిషనర్ కు ఆమ్ ఆద్మీ పార్టీ వినతి

ఆర్మూర్ విలేఖరి నవంబర్ 2 (డికె చాటింపు): ఆర్మూర్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల సమస్యపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ సయ్యద్ ఆవేజ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఆర్మూర్ పట్టణంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారు లు, మహిళలపై కోతులు దాడులకు పాల్పడుతూ భయాందోళనలకు గురిచేస్తున్నాయని, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వ్యాపారు లకు కూడా ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సమ స్యను అధికారులు తక్షణమే పరిష్క రించి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి



పత్రంపై సానుకూలంగా స్పందించిన మున్సిప ల్ కమిషనర్ కోతుల బెడదను నివారిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ రజాక్, బీసీ/ఓబీసీ అధ్యక్షులు దొండి హంస రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఆది జాంబవ శోభాయాత్ర

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 2 (డీకే చాటింపు):నిజామాబాద్ నగరంలోఆది జాంబవ శోభాయాత్ర ఆదివారం రోజు సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రకు మాదిగ పోరాట సమితి మాదిగ జాగృతి సమితి ధర్మసమాజ్ పార్టీ తదితర సంఘాలవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శోభాయాత్రలో డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగరంలోని. పూలాంగ్ చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు.



ఒడ్డేట్ కు బస్సు సౌకర్యం కల్పించండి

ఆర్మూర్ విలేఖరి నవంబర్ 2 (డికే చాటింపు):మోర్తాడ్ మండలం లోని ఒడ్డేట్ గ్రామానికి బస్సు సౌకర్యము కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ప్రజావాణిలో కలెక్టర్కు విన్నవించారు.గ్రామానికి దూరంగా బస్సు అవుతున్నారని గ్రామంలోని బస్సు షెల్టర్ వరకు బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉదయం వేళలో విద్యార్థులు పాఠశాలలకు వెళుతుండగా అనేక ఇక్కట్లు ఎదుర్కొంటే బస్సు కొరకు నడిచి వెళ్లాల్సి వస్తుందని ఇక్కట్లు తొలగించాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్ ఎం మరియు డిఎం లకు లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

చమురుపైనే చూపంతా..!



న్యూఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్ట్ చేయడానికి కారణంగా డ్రగ్స్ బూచిని చూపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసలు లక్ష్యం ఆ దేశంలోని భారీ చమురు నిక్షేపాలను కొల్లగొట్టడమేనని విశ్లేషకులు అంటున్నారు! అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మదురో నియంత, కిరాతకుడు అనే మాట నిజమే కానీ, ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన పని చట్టవిరుద్ధం, నిర్లక్ష్యపూరితం అని విమర్శించారు. యూఎస్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఇచ్చిన పోస్ట్‌లో, వేరొక దేశంపై దాడి చేసే అధికారం ట్రంప్‌నకు లేదని పేర్కొన్నారు. ఇప్పుడు తన నియంత్రణలో ప్రపంచంలోనే భారీ చమురు నిక్షేపాలు ఉన్నాయని, వీటి విలువ రూ.1,557 లక్షల కోట్లు అని ట్రంప్ మీడియాకు తెలిపారు. అమెరికాకు చెందిన పెద్ద ఆయిల్ కంపెనీలు వెనెజువెలాకు వెళ్తాయని, బిలియన్ల డాలర్లు ఖర్చుపెట్టి, సొమ్ము సంపాదించుకుంటాయని చెప్పారు.

వెనెజువెలాలో ఎంత చమురు ఉంది?: అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మిని(స్టేషన్ ప్రకారం, వెనెజువెలాలో 300 బిలియన్ బ్యారెళ్ల కన్నా ఎక్కువ చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం చమురు నిల్వల్లో ఇది 20 శాతం. దీని విలువ రూ.1,557 లక్షల కోట్లు అని అంచనా. ఈ చమురు హెవీగా ఉంటుంది, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సిమెంట్ పరిశ్రమలు, నౌకలు, రోడ్డు నిర్మాణం, వాటర్‌ప్రూఫింగ్‌ల కోసం కూడా వాడతారు. అమెరికాకు 50 బిలియన్ బ్యారెళ్ల చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఇది లైట్, స్వీట్ క్రూడ్. పెట్రోలు తయారీకి ఇది సరైనదే. ఇతర ఉత్పత్తుల తయారీకి అనువైనది కాదు. వెనెజువెలాలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రపంచం మొత్తం మీద రోజుకు ఉత్పత్తి అయ్యే చమురులో కేవలం 0.8 శాతం మాత్రమే వెనెజువెలాలో ఉత్పత్తి అవుతుంది.

చమురు ఉన్నా వెనెజువెలాకు ఈ దుస్థితి ఎందుకు?: ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు ఉన్న వెనెజువెలా తలసరి ఆదాయం విషయంలో 2025లో ప్రపంచంలో 127వ స్థానంలో ఉంది. దేశ జనాభాలో 90 శాతం మంది పేదలే. 2018లో ద్రవ్యోల్బణం 1.7 మిలియన్ శాతానికి చేరుకుంది. ఫలితంగా 50,000; 1,00,000 డినామినేషన్ నోట్లను ప్రభుత్వం ముద్రించింది. కోడిగుడ్లు కొనడానికి ప్రజలు 1,00,000 విలువ గల నోట్లను 20 తీసుకోవలసి వచ్చేది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్ల దేశం ఈ దుస్థితిలో ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం చమురుపైన మాత్రమే ఆధారపడింది. 1970వ దశకంలో ఈ దేశంలో రోజుకు 3.5 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి జరిగేది. అంటే, ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న చమురులో సుమారు 7 శాతం అన్నమాట. క్రమంగా చమురు ఈ దేశ అతి పెద్ద బలహీనతగా మారింది. చమురు పరిశ్రమను 1976లో జాతీయీకరణ చేశారు. పీడీవీఎస్ఏ అనే ప్రభుత్వ కంపెనీని ఏర్పాటు చేశారు. 2002-03లో సమ్మె జరిగింది. ప్రభుత్వం 18,000 మంది వర్కర్లను తొలగించింది. చమురు నుంచి బిలియన్ల డాలర్లు సంపాదించినప్పటికీ, నిధులను పొదుపు చేయలేదు. 1980వ దశకంలో ధరలు పతనమవడంతో, మొత్తం వ్యవస్థ కుప్పకూలింది, ప్రజాగ్రహం వెల్లువెత్తింది. 1992లో ప్రజలు ప్రెసిడెంట్ హ్యూగో ఛావెజ్‌పై తిరుగుబాటు చేశారు. కానీ విఫలమయ్యారు. 2004-2008 మధ్య కాలంలో చమురు ధరలు బ్యారెల్‌కు 140 డాలర్లకు పెరిగాయి. భారీ లాభాలు రావడంతో, ప్రభుత్వం ఉచిత గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, చౌక ధరలకు ఆహారం పథకాలను ప్రవేశపెట్టింది. ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది.ప్రభుత్వం బలవంతంగా ఆహార ధరలను తగ్గించింది. ప్రైవేట్ కంపెనీలు నష్టాల్లో కూరుకుపోయాయి. ఫలితంగా ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం చమురు ద్వారా వచ్చిన సొమ్ముతో అన్నిటినీ దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. దేశంలోని పరిశ్రమలు మూతపడ్డాయి, నిరుద్యోగం పెరిగిపోయింది. పీడీవీఎస్ఏని ఏర్పాటు చేసిన తర్వాత చాలా విదేశీ కంపెనీలు ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం వాటి ప్లాంట్లను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత విదేశీ పెట్టుబడులు చెప్పుకోదగ్గ స్థాయిలో రాలేదు. నైపుణ్యం గల ఇంజినీర్లు, నిపుణులు పీడీవీఎస్ఏని వదిలిపెట్టారు, వారి స్థానాల్లో రాజకీయ ప్రేరేపిత నియామకాలు జరిగాయి. కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టలేదు, మెషినరీని మెయింటెయిన్ చేయలేదు. ఫలితంగా చమురు వెలికితీత సామర్థం తగ్గుతూ వచ్చింది. 50 ఏళ్ల నుంచి పైప్‌లైన్లను అప్‌డేట్ చేయలేదని, రిఫైనరీలు దయనీయస్థితిలో ఉన్నాయని పీడీవీఎస్ఏ సర్ది చెప్తున్నది. మోలిక సదుపాయాల పునరుద్ధరణ, ఉత్పత్తి పునఃప్రారంభం కోసం 58 బిలియన్ డాలర్ల మేరకు ఖర్చవుతుంది.అమెరికా ఆంక్షలు..: గతంలో వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారు అమెరికా. ఛావెజ్ విధానాలు, ప్రకటనల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారుగా చైనా మారింది. చమురుకు బదులుగా 10 బిలియన్ డాలర్ల రుణాలను చైనా ఇచ్చింది. 2018లో వెనెజువెలా ప్రభుత్వం అమెరికన్‌డాలర్లలో వ్యాపారాన్ని నిషేధించింది. ఒక డాలర్‌కు 10 బొలివర్స్ ఎక్స్చేంజ్ రేట్‌ను నిర్ణయించింది. కానీ మార్కెట్ రేటు ఒక డాలర్‌కు 1,000కిపైగా బొలివర్లు ఉంది. 2019 తర్వాత అమెరికా, ఇతర దేశాలు వెనెజువెలా ఆయిల్ కంపెనీపై ఆంక్షలు విధించాయి. దీంతో చమురు అమ్మకాలు, పెట్టుబడులను ఆకర్షించడం కష్టంగా మారింది. వీటన్నిటి వల్ల వెనెజువెలా దయనీయ స్థితికి చేరింది. వెనెజువెలా నియంత్రణతో అమెరికాకు ప్రయోజనం ఏంటి?: వెనెజువెలాలో సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడాయిల్ ఉంది.

టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

గుంటూరు: ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది. వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు.

హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్

మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు.

వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా..!



విశాఖపట్టణం, : వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వా ళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు. పాలనలో ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజలకు దూరమై, ఓడిపోయామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మేలు జరిగి, వైసీపీకి నష్టం జరిగిందన్నారు గుడివాడ. ఈ సమస్యను అధినేత జగన్ కూడా గుర్తించారని, మరోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటారని చెప్పారు. 2029 ఎన్నికల తర్వాత మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చే ప్రసక్తే ఉండదని, అధినేత జగన్ కూడా ఈ విషయమై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి తేల్చిచెప్పారు.ఏపీలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గరయ్యేలా చేసింది. దీంతో ప్రజలకు వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు మధ్య దూరం పెరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. వాలంటీర్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై వైసీపీ క్యాడర్ హర్ట్ అయిందని పార్టీకి, కార్యకర్తల మధ్య ఎమోషనల్ గ్యాప్ వచ్చిందన్న టాక్ ఉండేది. అందుకే 2019 ఎన్నికలకు ముందు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు 2024కు వచ్చేసరికి డీలా పడిపోయారని అంటుంటారు.ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న ఈ వాస్తవాలను ఇప్పుడు వైసీపీ కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. దీంతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి మళ్లీ పాత తప్పు చేయకూడదని వైసీపీ డిసైడ్ చేసుకున్నట్లు చెబుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కామెంట్స్‌ను బట్టి చూస్తే..ఏపీలో వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా ముగిసిన అధ్యాయమేనన్న క్లారిటీ వచ్చేసింది. తెరమరుగైన వాలంటీర్ల వ్యవస్థను తిరిగి కొనసాగించే అవసరం, అవకాశమే లేదని వైసీపీ నేతలు కూడా డిసైడ్ కావడంతో వాలంటీర్ వ్యవస్థ చరిత్రగానే మిగిలిపోనుంది. వైసీపీ ఇచ్చిన క్లారిటీతో కూటమికి పాజిటివ్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మళ్లీ పవర్‌లోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తెస్తామని వైసీపీ చెప్తే గనుక అదీ మళ్లీ ఎలక్షన్ ఎజెండాగా మారే అవకాశం ఉంటుంది. వాలంటీర్లు లక్ష మంది వరకు ఉంటారు. పైగా వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు నేరుగా సేవలు అందాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని వైసీపీ చెప్పినా..వాలంటీర్లకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చినా హామీలను గుర్తు చేసినా..పొలిటికల్ ఫైట్‌కు దారితీసేది. కానీ వైసీపీనే వాలంటీర్ వ్యవస్థకు మంగళం అని చెప్పేడయం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

మట్టి'మనుషులకు చట్టసభల్లో చోటేది?



తెలంగాణ జనాభాలో కుమ్మరి/శాలివాహన సామాజికవర్గం వాటా 1.2 శాతం ఉన్నందున దామాషా పద్ధతి ప్రకారం.. కనీసం 1 నుంచి 2 ఎమ్మెల్యే సీట్లు ఆ వర్గానికి దకాలి. 17 ఎంపీ సీట్లు ఉన్నందున ఐదు లోక్‌సభ ఎన్నికలకు ఒకసారి రొటేషన్ పద్ధతిలో ఒక స్థానం ఉండాలి. చట్టసభల్లో నేరుగా ఎన్నికయ్యే అవకాశం లేనప్పుడు నామినేటెడ్ కోటాలో శాసనమండలిలో కనీసం ఒక సీటు అయినా కేటాయించి వారి రాజకీయ శూన్యత్వాన్ని భర్తీ చేయాలి. కానీ, రాష్ట్రంలో 4,31,363 (1.2 శాతం) జనాభా ఉన్న కుమ్మరి సామాజికవర్గానికి చట్టసభల్లో ఒక సీటు కూడా దకకటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల నుంచి ఇప్పటికీ కుమ్మరి సామాజికవర్గం ఒక నిశ్శబ్ద ఓటుబ్యాంకుగానే మిగిలిపోయింది. ఉమ్మడి ఏపీలో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ, కుమ్మరి కులస్తులకు ఎమ్మెల్యే టికెట్లు దక్కలేదు. జనాభాపరంగా బీసీ-బీ క్యాటగిరీలో ఉన్న వీరు, రాజకీయంగా బలంగా ఉన్న ఇతర బీసీ కులాల నీడలోనే ఉండిపోయారు. కాంగ్రెస్ లేదా టీడీపీ వంటి ప్రధాన పార్టీలు వీరిని కేవలం స్థానిక సంస్థల స్థాయికే పరిమితం చేశాయి. నామినేటెడ్ పదవుల్లో కూడా వీరికి దకిన వాటా నామమాత్రమే. కుమ్మరి సామాజికవర్గానికి చెందిన బలమైన నేత ఐలాపురం వెంకయ్య శాసనమండలి సభ్యునిగా ఎనిమిదేండ్లపాటు పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా తాడూరి శ్రీనివాస్‌కు కేసీఆర్ అవకాశం కల్పించారు. కుమ్మరి కులానికి ఆత్మగౌరవ భవనం కేటాయించారు. రాష్ట్రమంతటా కుమ్మరి జనాభా విస్తరించి ఉన్నది. కానీ, ఏ ఒక నియోజకవర్గంలోనూ గెలుపోటములను శాసించే స్థాయిలో లేదు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 94 మంది కుమ్మరి కులస్తులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా గెలిచి సత్తాచాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన సీపెక్ డాటా గణాంకాలను పరిశీలిస్తే, సామాజికంగా, ఆర్థికంగా కుమ్మరులు నిలకడగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఈ కులం తీవ్ర వివక్షకు గురవుతున్నట్టు కనిపిస్తున్నది. రాష్ట్రం మొత్తం జనాభాలో కుమ్మరుల వాటా 1.2 శాతం. వీరి ఆర్థిక స్థితిగతులు మెరుగ్గానే ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం భూమిలో 1.4 శాతం భూమి వీరి హస్తగతమై ఉన్నది. జనాభా నిష్పత్తి కంటే ఎకువ భూమిని కలిగి ఉండి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తమదైన ముద్ర వేస్తున్నప్పటికీ, రాజకీయంగా మాత్రం వీరి గొంతు చట్టసభలకు చేరడం లేదు. కేవలం ఓటుబ్యాంకుగానే కాకుండా, చట్టసభల్లో నిర్ణయాత్మక శక్తులుగా కుమ్మరులను గుర్తించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

వైసీపీ కిం కర్తవ్యం



విజయవాడ, : ప్రస్తుతం దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ మీద రాజకీయ చర్చ సాగుతోంది. అధికార ఎన్డీయే తీసుకున్న విధానం పట్ల ఇండియా కూటమిలో తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు అయితే తమ సీట్లు పెద్ద ఎత్తున తగ్గి రాజకీయంగా అభివృద్ధి పరంగా ఇబ్బంది అవుతుందని కూడా ఆందోళన చెందుతున్నాయి. దక్షిణాదిలోనే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ఇందులో ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే లాంటివి పూర్తిగా యాంటీ స్టాండ్ తీసుకుంటే అన్నా డీఎంకే జేడీఎస్, టీడీపీ జనసేన వంటివి జై కొడుతున్నాయి. అయితే చిత్రంగా తటస్థంగా ఉన్న వైసీపీ మాత్రం డీలిమిటేషన్ మీద కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుకూలంగా స్పందిస్తోంది. అదే సమయంలో తెలంగాణాలో ఉన్న మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అయితే బిల్లు స్వరూప స్వభావాలను చూసి మాత్రమే ఏ సంగతీ చెబుతామని అంటోంది: దేశంలో కొత్తగా సీట్లు పెరిగితే మంచిదే కదా ఎంత మంది యువతకు కొత్త వారికి అవకాశాలు వస్తాయని వైసీపీ అంటోంది. అంతే కాదు చిన్న నియోజకవర్గాల వల్ల అభివృద్ధి కూడా సాగుతుందని చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల పునర్ విభజన చేసే విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రకటించడం విశేషం. నిజం చెప్పాలీ అంటే ప్రాంతీయ పార్టీల పట్టుని దెబ్బ తీసే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండబోతోంది అని అంతా అంటున్న నేపధ్యం ఉంది. స్టాలిన్ విజయ్ వంటి ప్రాంతీయ పార్టీల నేతలు వ్యతిరేకిస్తూ వైసీపీ ఓకే చెప్పడమే అసలైన ట్విస్ట్ ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే డీలిమిటేషన్ మీద ఆచీ తూచీ స్పందించారు. కేంద్రం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన బీఆర్ఎస్ డీలిమిటేషన్ విషయంలో మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం విశేషం. డీలిమిటేషన్ బిల్లులో పేర్కొన్న అంశాలు అన్నీ చూసిన మీదటనే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుందని కేసేఅర్ చెప్పడం విశేషం. సహేతుకంగా డిమాండ్ఇదిలా ఉంటే ప్రస్తుతం 543 ఎంపీలు దేశంలో ఉంటే సౌత్ స్టేట్స్ నుంచి 24 శాతం మంది ఎంపీల ప్రాతినిధ్యం ఉంది. ఆ శాతం తగ్గకుండా 50 శాతం సీట్లు పెంచాలని బీఆర్ఎస్ కోరుతోంది. అది కూడా 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ ఎస్ అంటోంది. మొత్తం మీద డీలిమిటేషన్ విషయంలో బీఆర్ ఎస్ నిర్మాణాత్మకంగానే వ్యవహరించాలని చూస్తోంది. అలాగే ప్రాంతీయ పరమైన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటోంది. వైసీపీ మాత్రం ఎన్డీయేకు ఔట్ రేట్ గా మద్దతు ఇవ్వడమే చర్చనీయాంశంగా ఉంది.

మండలి కోసం పోటా పోటీ



వరంగల్: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, త్వరలో జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో జరగనున్న మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డి, అలాగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల వేడి గాంధీభవన్‌లో ఇప్పుడే మొదలైంది. అక్టోబర్ నెల నుంచి ఓటరు నమోదు కార్యక్రమాలు ప్రారంభం కానుండటంతో, అధికార పార్టీలో టికెట్ ఆశిస్తున్న నేతల హడావిడి పీక్స్‌కు చేరింది.ఈ రెండు పట్టభద్రుల స్థానాల పరిధిలో ఉమ్మడి ఆరు జిల్లాలు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి మినహా మిగిలిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని మెజారిటీ అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పట్టభద్రుల తీర్పు ప్రభుత్వ పనితీరుకు రెఫరెండంగా మారే అవకాశం ఉండటంతో, ఫలితం తేడా వస్తే భవిష్యత్ ఎన్నికలపై ప్రభావం పడుతుందన్న అంచనాతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కీలక మంత్రులు అభ్యర్థుల ఎంపికపై ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి నాలుగు పేర్లతో కూడిన షార్ట్‌లిస్ట్‌ను అధిష్ఠానికి పంపేందుకు నాన్నాహాలు జరుగుతున్నాయి.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి ఆశావహులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంప్రదింపులు జరిపి జాబితా రూపొందించారు. పార్టీ సీనియర్ నేత, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ విభాగం మాజీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల నేపథ్యం ఉంది. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పేరు కూడా పరిశీలనలో ఉన్నాయి. టీశాట్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీసీ నేత గౌరి సతీష్, షాప్ మాజీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడు రాకూర్ బాలాసింగ్ పేర్లను కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తోంది.ఇక నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ప్రత్యేకంగా భేటీ అయ్యారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆర్టీఐ కమిషనర్ పి.వి. శ్రీనివాస్, నల్గొండ డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేత పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పోటీ చేసిన ఇందిర, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, పార్టీ నేత లోకేష్ యాదవ్, ఖమ్మం విద్యాసంస్థల అధినేత మొండిం కిరణ్‌కుమార్ ఆశావహుల జాబితాలో ఉన్నారు. మరోవైపు పొత్తులో భాగంగా ఈ సీటు తమకు కేటాయించాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కోరుతుండటం గమనార్హం.పట్టభద్రుల స్థానాలతో పాటు నవంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు భర్తీకి రానున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్‌ల పదవీకాలం నవంబర్ 14న ముగియనుంది. డిసెంబర్ 18న మధుసూదనాచారి పదవీకాలం పూర్తవుతుంది. ఈ నాలుగు నామినేటెడ్ స్థానాలు కూడా అధికార కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లనున్నాయి. కళాకారుల కోటాలో సీఎంతో సన్నిహిత సంబంధాలున్న గోరటి వెంకన్నను మళ్లీ కొనసాగిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ ద్వారా నామినేట్ అయి ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న బస్వరాజు సారయ్య మళ్లీ అవకాశం ఆశిస్తున్నారు. మరోవైపు సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పేర్లు గవర్నర్ కోటా రేసులో బలంగా వినిపిస్తున్నాయి.సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గ్రౌండ్ రియాలిటీని బేరీజు వేసుకుంటూ, ఆశావహుల అసంతృప్తి పార్టీపై పడకుండా శాసనమండలి పోరులో క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా హస్తం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది.

విజన్ ఎడ్యుకేషన్ అడుగులు



హైదరాబాద్, : తెలంగాణ విద్యావ్యవస్థలో నూతన అధ్యాయాన్ని లిఖించబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటించి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థపై తన విజన్ ను ఆవిష్కరించారు. విద్యారంగ సమగ్ర స్వరూపాన్ని మార్చేందుకు తన వద్ద ఉన్న కార్యాచరణను స్పష్టంగా వివరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా, రాబోయే తరాల భవిష్యత్తే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన నొక్కి చెప్పారు.గత పాలకులు ఇరిగేషన్ శాఖను తమ వద్ద ఉంచుకుని, వేల పుస్తకాలు చదివామని గొప్పలు చెప్పుకుంటూ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందన్నారు రేవంత్ రెడ్డి. కానీ నేను మాత్రం ఓట్లు లేని, కేవలం బాధ్యత మాత్రమే ఉన్న విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నానని పరోక్షంగా విపక్షాలకు కౌంటర్ ఇచ్చారు. తానెలాంటి తప్పులు చేయలేదని, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు వివాదాల్లేకుండా పూర్తి చేశానని గుర్తుచేశారు. గడిచిన నాలుగేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, తెలంగాణ విద్యా వ్యవస్థ 28వ స్థానం నుండి 18వ స్థానానికి చేరుకుందని గణాంకాలతో సహా వెల్లడించారు.ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులు రూ.50 వేలకు మించి ఖర్చు చేయడం లేదని, కానీ ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై రూ.1.08 లక్షలు వెచ్చిస్తోందని సీఎం స్పష్టం చేశారు. బడ్జెట్‌లో విద్యకు 9 శాతం నిధులు కేటాయిస్తున్నప్పటికీ, నాణ్యతా ప్రమాణాల్లో ప్రపంచంతో పోటీ పడటంలో మనం ఎక్కడో వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ పూర్తయినా కనీసం ఉద్యోగానికి దరఖాస్తు కూడా రాయలేని పరిస్థితి మారి తీరాలని ఉద్ఘాటించారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చడమే కాకుండా, విదేశీ పర్యటనలకు ప్రతి ఏటా ఉపాధ్యాయులను పంపి గ్లోబల్ ఎడ్యుకేషన్‌ను ఇక్కడ అమలు చేస్తామన్నారు.తనకు ఎలాంటి ఇతర కోరికలు లేవని, 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో మీకేమీ అనుమానాలు అక్కర్లేదన్నారు. నల్గొండ వంటి ప్రాంతాల్లో 9 మంది ఉపాధ్యాయులున్నా ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలల పరిస్థితిని నిరసించారు. బదిలీలు చేస్తే ధర్నాలు చేయడం సరికాదన్నారు. “మీ సమస్యలు నాకు వదిలేయండి.. ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు మీ ఇంటికే వస్తాయి. కానీ ఐదేళ్ల పాటు పిల్లల భవిష్యత్తు కోసం నా దారిలోకి వచ్చి పోరాడండి. మండలాల వారీగా క్లస్టర్లను ఏర్పాటు చేసి, పాఠశాలల అభివృద్ధికి మీరే నివేదికలు ఇవ్వండి, వాటిని అమలు చేసే బాధ్యత నాది” అని పిలుపునిచ్చారు.హాస్టల్ సంస్కృతి వల్ల పిల్లలు ఒంటరితనానికి గురై, భవిష్యత్తులో తల్లిదండ్రులను ఓల్డేజ్ హోమ్‌లలో వేసే పరిస్థితి వస్తోందని రేవంత్ రెడ్డి మానవీయ కోణాన్ని స్పృశించారు. టీచర్లు కేవలం బోధకులుగా కాకుండా తల్లిదండ్రుల స్థానంలో ఉండి గైడ్ చేయాలని కోరారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనమేనని, జర్మనీ, జపాన్ లాంటి దేశాలపై దృష్టి సారించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. “ప్రభుత్వ బడిలో చదివితే ఏమవుతావని ఎవరైనా అడిగితే.. తెలంగాణ సీఎం అవుతానని గర్వంగా చెప్పండి” అని వ్యాఖ్యానించి ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

రేవంత్ మార్క్ పాలిటిక్స్..!



హైదరాబాద్, : కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలకు, నాయకత్వంపై అసమ్మతి గళాలకు ఏఐసీసీ హైకమాండ్ గట్టి ముగింపు పలికింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పించడం ద్వారా అధిష్ఠానం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించే వరకు ప్రతి అడుగులోనూ పరీక్షలు ఎదుర్కొన్న రేవంత్ రెడ్డి, తాజా పరిణామంతో పార్టీపై తన తిరుగులేని పట్టును మరోసారి నిరూపించుకున్నారు. క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన ఢిల్లీ పెద్దలు, అసంతృప్త నేతల దూకుడుకు బలమైన కళ్లెం వేశారు.ప్రభుత్వ విధానాలు లేదా ముఖ్యమంత్రి శైలిపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్న నేతలకు కొండా సురేఖ ఉదంతం ద్వారా అధిష్ఠానం హెచ్చరికలు జారీ చేసింది. క్రమశిక్షణ తప్పితే అది విస్తరించి పార్టీ ఐక్యతకే ముప్పుగా మారుతుందన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రేవంత్‌ను కాదని మరో ప్రత్యామ్నాయ వర్గాన్ని ప్రోత్సహించే ఆలోచన ఏఐసీసీకి లేదని, సీఎంకు పూర్తి స్వేచ్ఛనివ్వడమే సరైన మార్గమని నాయకత్వం భావించింది. ఫలితంగా, ఇన్నాళ్లూ మంత్రివర్గ విస్తరణలో చోటు కోసం లేదా శాఖల మార్పుపై అసంతృప్తి వెళ్లగక్కుతూ వచ్చిన ఆశావహులు ఇప్పుడు ఆచితూచి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.హైకమాండ్ రేవంత్ రెడ్డికి ఇంతటి అండగా నిలవడానికి బలమైన రాజకీయ, ఎన్నికల కారణాలు ఉన్నాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం మొదలుకొని.. ఆ తర్వాత జరిగిన పంచాయతీ, పురపాలక ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వరకు రేవంత్ నాయకత్వంలో పార్టీ వరుస విజయాలను నమోదు చేసింది. దక్షిణ భారతదేశంలో పార్టీకి అత్యంత కీలకమైన తెలంగాణలో ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను నిలువరించడంలో రేవంత్ వ్యూహాలు విజయవంతమయ్యాయి. ఈ పనితీరును గుర్తించిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం, రేవంత్ నాయకత్వాన్ని బలహీనపరిస్తే పార్టీ పునాదులకే నష్టమని స్పష్టం చేసింది.త్వరలోనే జరగనున్న కీలకమైన పట్టణ స్థానిక సంస్థల సమరానికి పార్టీని సమాయత్తం చేయడమే అధిష్ఠానం తక్షణ లక్ష్యం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లోని క్యూర్ పరిధిలోకి వచ్చే జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు అత్యంత కీలకంగా మారాయి. ఈ నగర పోరుకు ముందు గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, ఏకతాటిపై పార్టీని నడిపించేందుకు రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించింది.ఈ తాజా రాజకీయ మార్పులతో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళనపై సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి వెసులుబాటు దక్కింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు, మంత్రుల పనితీరు ఆధారంగా శాఖల మార్పిడి చేపట్టే స్వేచ్ఛ ఆయనకు లభించింది. పార్టీపై సంపూర్ణ ఆధిపత్యం దక్కించుకున్నప్పటికీ, అసమ్మతి పూర్తిగా సమసిపోలేదన్న వాస్తవాన్ని గ్రహించిన రేవంత్.. అన్ని సామాజిక వర్గాలను, సీనియర్ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. పార్టీలో అంతర్గత సమతుల్యతను కాపాడుకుంటూనే, తన నాయకత్వానికి ఎదురులేదని రేవంత్ చాటిచెప్పినట్లయింది

పోలవరం, అమరావతిని పూర్తి చేస్తాం



విజయనగరం, : భోగాపురం ఎయిర్ పోర్టును ప్రారంభించినట్లుగానే వచ్చే ఏడాది పోలవరం.. ఆ తర్వాత ఏడాది అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింపచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసిన చారిత్రాత్మక సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత భావోద్వేగంతో ప్రసంగించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ వేదికగా ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని, ప్రగతి శక్తిని చాటిచెప్పిన సీఎం.. సముద్ర తీరానికి, పచ్చని కొండలకు నడుమ నిర్మితమైన ఈ విమానాశ్రయం విమాన ప్రయాణికులకు ఒక భూతల స్వర్గాన్ని, సరికొత్త అనుభూతిని అందిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.పదేళ్ల విమానాశ్రయ నిర్మాణ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం విపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. . 2015లో ప్రధాని మోదీ నాయకత్వంలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రకటించి, అన్ని అనుమతులు సాధించి 2019లోనే శంకుస్థాపన చేశాం. నాడు ఈ ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టింది మనమే, నేడు పనులు పూర్తిచేసి గుమ్మడికాయ కట్టింది మనమే అని చంద్రబాబు గర్వంగా ప్రకటించారు. ఇక్కడ ఎర్రబస్సు కూడా రాదంటూ గతంలో అవహేళన చేసిన వారు ఈరోజు రాజకీయంగా అడ్రస్ లేకుండా పోయారని, ఆటంకాలు సృష్టించిన ప్రతి ఒక్కరి వైఫల్యాన్ని దాటుకుని ఉత్తరాంధ్రకు భారీ ఎయిర్ బస్ తెచ్చామని స్పష్టం చేశారు.ఇదే వేదికపై నుంచి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి రెండు కీలకమైన మైలురాళ్లను సీఎం చంద్రబాబు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, 2027 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగానే జాతికి అంకితం చేస్తామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి మొదటి దశ నిర్మాణాత్మక పనులన్నింటినీ 2028 నాటికి పూర్తి చేసి, ప్రధాని సమక్షంలోనే అట్టహాసంగా ప్రారంభోత్సవం జరుపుతామని సీఎం పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని వివరిస్తూ.. గడిచిన రెండేళ్ల వ్యవధిలోనే ఈ ప్రాంతానికి 189 భారీ ప్రాజెక్టులను ఆకర్షించామని చంద్రబాబు వెల్లడించారు. రూ.6.13 లక్షల కోట్ల విలువైన ఈ పెట్టుబడులు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే ఉత్తరాంధ్రలోని 5.57 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గణాంకాలతో వివరించారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు భూములిచ్చిన రైతుల త్యాగం అమూల్యమైనదని, వారికి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు.విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను కలుపుతూ రూపుదిద్దుకుంటున్న విశాఖ ఎకనామిక్ నోడ్‌కు ఈ ఎయిర్‌పోర్టు ఒక గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందని సీనియర్ రాజకీయనాయకులు, ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. పర్యాటకం, ఐటీ, ఆటోమొబైల్ మరియు ఫార్మా రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే సత్తా భోగాపురానికి ఉందని, కేంద్రంలో నరేంద్ర మోదీ అండదండలతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అమరావతి, పోలవరంతో పాటు ఉత్తరాంధ్రను కూడా దేశంలోనే అగ్రగామిగా నిలబెడుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

మజ్లీస్ తో రేవంత్ సంబంధం!



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరుగుతోందా? పాతబస్తీ రాజకీయాల నాడిని శాసించే మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, విపక్షాల్లో చర్చనీయాంశంగా మారాయి. సైదాబాద్ వద్ద నిర్మించిన నూతన స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ వేదిక ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఒకే వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఒకరిపై ఒకరు కురిపించుకున్న ప్రశంసలు కేవలం అభివృద్ధి సంకేతాలు మాత్రమే కావని, రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణాల ఆరంభానికి సూచికలని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో తాము బీఆర్ఎస్ కి మద్దతు ఇచ్చిన విషయాన్ని అంగీకరించిన అసదుద్దీన్, తెరవెనుక జరిగిన ఒక కీలక హెచ్చరికను బయటపెట్టారు. “రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోకపోతే మీరంతా ఇళ్లలోనే కూర్చోవాల్సి వస్తుందని నేను స్వయంగా కేసీఆర్‌కు పదే పదే చెప్పాను” అని వ్యాఖ్యానించడం ద్వారా గత ప్రభుత్వ పతనానికి రేవంత్ దూకుడే కారణమనే అంశాన్ని నొక్కిచెప్పారు. ఇది బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపడమే కాకుండా, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు ఇచ్చిన భారీ సర్టిఫికెట్‌గా నిలిచింది.అసదుద్దీన్ ప్రసంగంలో అత్యంత కీలకమైన రాజకీయ కోణం.. పార్టీని కాదని రేవంత్ రెడ్డి వ్యక్తిత్వాన్ని ఆయన సమర్థించడం. “నేను మద్దతు ఇస్తున్నది రేవంత్ రెడ్డికి మాత్రమే, కాంగ్రెస్ పార్టీకి కాదు” అని కుండబద్దలు కొట్టారు. సాధారణంగా ఎంఐఎం అధికారంలో ఉన్న పార్టీలతో సత్సంబంధాలు నెరపుతుందనే ఒక ముద్ర ఉంది. అయితే ఈసారి అసదుద్దీన్ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదా హస్తం పార్టీ సిద్ధాంతాలకు కాకుండా, నేరుగా సీఎం రేవంత్ రెడ్డి పాలనా శైలికే తమ బాసట అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ సహా సమగ్ర తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మరీ ఎక్కువ మర్యాదస్తుడిగా మారిపోయారని, గతంలో మాదిరి దూకుడును ప్రదర్శిస్తూ ప్రజల్లోకి రావాలని హితవు పలికారు.మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు అసదుద్దీన్ ఏమాత్రం తీసిపోరని రేవంత్ తేల్చిచెప్పారు. కొందరు కావాలనే అసద్‌పై, ఎంఐఎంపై దేశద్రోహ ముద్ర వేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో అసదుద్దీన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న రేవంత్, ఓల్డ్ సిటీ సమగ్ర పురోగతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. తాను సీఎం అయ్యాక ఓవైసీ సోదరులతో పాతబస్తీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించానని గుర్తుచేశారు. పాతబస్తీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ అసద్ ఇచ్చే ఏ ప్రతిపాదనలనైనా తక్షణమే పరిశీలించి నిధులు విడుదల చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆ వేదికపైనే రేవంత్ ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీని పక్కనపెట్టి కేవలం రేవంత్ రెడ్డికే మద్దతు ప్రకటించడం ద్వారా అసదుద్దీన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఇది ఒకవైపు కాంగ్రెస్‌తో తాము పూర్తిగా కరిగిపోలేదని మజ్లిస్ క్యాడర్‌కు స్పష్టం చేస్తూనే, మరోవైపు ప్రభుత్వ సారథి అయిన రేవంత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందనే సందేశాన్ని ఇచ్చింది. అటు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ రాజకీయంలో పాతబస్తీ మద్దతును సంపూర్ణంగా తన ఖాతాలో వేసుకుంటూ, ప్రభుత్వంలో తన పట్టును, ఇమేజ్‌ను మరింత పటిష్టం చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు గట్టి హెచ్చరిక పంపడమే కాక, హైదరాబాద్ వేదికగా తిరుగులేని రాజకీయ శక్తిగా తాము కొనసాగుతామని రేవంత్-ఓవైసీల ద్వయం ఈ సభ ద్వారా చాటిచెప్పింది.

టూ టైర్ సిటీస్ లో విల్లా కల్చర్

కాకినాడ, : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ పరిసర ప్రాంతాలతో పాటు కాకినాడ అచ్యుతాపురం ఎకనామిక్ జోన్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంబడి రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పారిశ్రామిక విస్తరణ, మౌలిక వసతుల కల్పన వేగవంతం కావడంతో ఈ కారిడార్‌లోని ల్యాండ్ మార్కెట్ వైపు మదుపరులు భారీగా ఆకర్షితులవుతున్నట్లు ఈ వారం పత్రికల బిజినెస్ పేజీలు ప్రత్యేక విశ్లేషణాత్మక కథనాలను ప్రచురించాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఇంతలా పుంజుకోవడానికి ప్రధాన బలం గోదావరి జిల్లాల్లోని సంపన్న వర్గాల నుంచి వస్తున్న పెట్టుబడులేనని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో అత్యంత లాభదాయకంగా సాగుతున్న ఆక్వా రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక పారిశ్రామికవేత్తలు తమకు వస్తున్న లాభాలను సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ మార్గంగా భావించి భూములపై పెడుతున్నారు. షేర్ మార్కెట్, ఇతర వ్యాపారాల కంటే స్థిరాస్తి రంగానికే దీర్ఘకాలంలో తిరుగులేని లాభాలు వస్తుండటంతో, వీరంతా గ్రూపులుగా ఏర్పడి మరీ కనెక్టింగ్ రోడ్ల వెంబడి వందల ఎకరాలను కొనుగోలు చేస్తున్నారు.రాజమండ్రి రూరల్ పరిధిలోని శాటిలైట్ సిటీ పరిసరాలు, కడియం, జేగురుపాడు వైపు వెళ్లే మార్గాలతో పాటు.. కాకినాడ నుంచి అచ్యుతాపురం సెజ్ కనెక్టివిటీ ఉన్న రహదారుల ఇరువైపులా కొత్త కొత్త వెంచర్లు వెలుస్తున్నాయి. డీటీసీపీ అనుమతులతో మౌలిక వసతులు కల్పిస్తూ రియల్టర్లు వేస్తున్న లేఅవుట్లకు హాట్ కేకుల్లా డిమాండ్ ఏర్పడింది.

లక్ష కోట్లతో పీపీపీలు... నెంబర్ వన్

విజయవాడ, : భారతదేశంలో మౌలిక వసతుల విప్లవాత్మక అభివృద్ధి కోసం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రూపొందించిన పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ప్రాజెక్టుల పైప్‌లైన్‌లో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్థిక వ్యవహారాల శాఖ విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం రాష్ట్రాల వారీగా పిలిచిన ప్రతిపాదిత పీపీపీ ప్రాజెక్టుల విలువ, సంఖ్య పరంగా ఏపీ అగ్రభాగాన నిలిచింది. రాష్ట్రంలో ఏకంగా రూ. 1,15,578.81 కోట్ల అంచనా వ్యయంతో 270 మౌలిక వసతుల ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నట్లు కేంద్రం తన నివేదికలో స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా మొత్తం రూ. 17 లక్షల కోట్లకు పైగా విలువైన 852 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం ఒకే గొడుగు కిందకు తెచ్చి, ప్రైవేట్ పెట్టుబడిదారులకు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఈ జాబితాలో తమిళనాడు రూ. 87,639.65 కోట్ల విలువైన 70 ప్రాజెక్టులతో రెండో స్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్ రూ. 65,496.50 కోట్లతో 21 ప్రాజెక్టులతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ చాలా ముందంజలో ఉంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికాభివృద్ధి, రోడ్లు, పోర్టులు, ఇంధన రంగం మరియు పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయడంపై దృష్టి సారించింది. పీపీపీ విధానం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ ప్రతిపాదనలను వేగంగా సిద్ధం చేసి కేంద్ర సమ్మతిని పొందింది. నిధుల కొరత లేకుండా పీపీపీ నమూనాలో ఈ మౌలిక ప్రాజెక్టులు పట్టాలెక్కితే, రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సరికొత్త ఊపు లభించను

మారణహోమంలో కాసుల వేట..?

వాషింగ్టన్: దేశాల మధ్య యుద్ధం జరిగి... వేలమంది ప్రాణాలు కోల్పోతుంటే... వాటి ఆధారంగా లాభాలు గడిస్తున్న దారుణ పరిస్థితికి వైట్ హౌస్ ఆధారం కావడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. యుద్ధం జరిగితే కొందరికి లాభం. వ్యాపారవేత్తే దేశాధ్యక్షుడు అయితే 'నాకేంటి?' అని అలోచించకుండా ఉంటాడా? ఇరాన్ – ఇజ్రాయిల్, అమెరికా యుద్ధంలో ఇప్పుడిదే తీవ్ర చర్చగా మారింది. ఈ యుద్ధ సమాచారంతో ఇజ్రాయిల్, అమెరికాకు చెందిన అనేక కార్పొరేట్ కంపెనీలు వేలకోట్ల ఇన్సైడర్ ట్రేడింగ్ చేస్తున్నాయనే సమాచారం వెలుగుచూసింది. ఇరాన్పై ఆయా దేశాలు దాడులు చేయకముందు ఆ కంపెనీల షేర్ల ధరలు ఎంత ఉన్నాయి? ఇప్పుడెలా పెరిగాయి? అనే సమాచారాన్ని అంతర్జాతీయ మీడియా ప్రస్తావిస్తోంది. అందరి వేళ్లు వైట్హౌస్ వైపే చూపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్వతహాగా కార్పొరేట్ వ్యాపారి కావడంతో 'రహస్య యుద్ధ సమాచారం ఆధారంగా జరుగుతున్న ఇన్ సైడర్ ట్రేడింగ్పై ఆధారాల తోసహా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభం ముందూ, తర్వాత కీలక రహస్య సమాచారం ద్వారా కొద్ది మంది స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టి భారీగా రాబడులను పెంచుకున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలు బహిరంగం కావడానికి కొన్ని గంటల ముందే దానికి అనుగుణంగా ట్రేడింగ్ జరగడం వెనుక వైట్ హౌస్ నుంచి అందుతున్న ముందస్తు సమాచారమే కారణమనే అనుమానాలు బలపడుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధ రహస్య సమాచారాన్ని ఉపయోగించుకుని అమెరికాలోని కొందరు ట్రేడర్లు మార్కెట్లో దాదాపు 1.5 బిలియన్ల నుంచి 1.8 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 వేల కోట్లు) విలువైన అనుమానాస్పద లావాదేవీలు జరిపినట్లు అంచనా. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనలు వెలువడటానికి కొన్ని నిమిషాల ముందే చమురు మార్కెట్లలో భారీ ఎత్తున బెట్టింగ్లు జరగడం, తద్వారా అజ్ఞాత వ్యక్తులు కోట్లాది రూపాయల లాభాలను ఆర్జించడం ఇన్సైడర్ ట్రేడింగ్ అనుమానాలను బలపరుస్తు న్నాయి. ప్రారంభంలో ఇన్సైడర్ ట్రేడింగ్ ఆరోపణలను కొట్టిపారేసిన వైట్ హౌస్ ఇప్పుడు స్వరం మార్చింది. సున్ని తమైన సమాచారంతో ముడి పడి ఉన్న ఫ్యూచర్స్ మార్కెట్లలో బెట్టింగ్లు కట్టవద్దని తన సిబ్బందిని హెచ్చరించింది.

ఇవిగో సాక్ష్యాలు..: ఈ ఏడాది జనవరిలో వెనిజులాలో అమెరికా సైనిక చర్యకు దిగడానికి ముందే పాలీమార్కెట్ వంటి ముందస్తు మార్కెట్లలో అనుమానాస్పద బెట్టిం గ్లు కనిపించాయి. మార్చి మొదటి వారంలో ఇరాన్పై అమెరికా దాడి చేయబోతోందని అధికారికంగా తెలియడానికి కొన్ని గంటల ముందే కొందరు బెట్టింగ్లు కాశారు. కొద్దిమంది అజ్ఞాత ట్రేడర్లు ఏకంగా 1.2 మిలియన్ల లాభాన్ని పొందడం వెనుక ఇన్సైడర్ సమాచారం ఉందనే అనుమానం ఉంది. మార్చి 23 ఉదయం అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ దాడుల నిలిపివేత గురించి ట్వీట్ చేసే కొద్ది నిమిషాల ముందే, మార్కెట్లో సుమారు 500 నుండి 830



మిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ ఫ్యూచర్స్ చేతులు మారాయి. ప్రకటన రాగానే చమురు ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో ఆ ముందస్తు ట్రేడర్లు ఊహించని లాభాలు పొందారు. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఇన్సైడర్ ట్రేడింగ్ కేసు కావచ్చని చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య 15 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించడానికి గంటల ముందు సుమారు 950 మిలియన్ డాలర్ల విలువైన చమురు బెట్టింగ్లు జరిగాయి. ప్రకటన తర్వాత చమురు ధరలు 15 శాతం పడిపోవడంతో ఆ ముందస్తు ట్రేడర్లు మళ్లీ భారీగా లాభపడ్డారు..

ఇన్సైడ్ ట్రేడింగ్ అంటే...: ప్రభుత్వ నిర్ణయాలు, యుద్ధ సంబంధిత గోప్య సమాచారం ముందుగానే తెలుసుకుని, ఆ సమాచారాన్ని ప్రజలకు వెల్లడించే ముందు స్టాక్ మార్కెట్లలో లావాదేవీలు చేయడాన్ని ఇన్సైడ్ ట్రేడింగ్ అంటారు. అమెరికాలో ఇది చట్ట విరుద్ధం. దీన్ని యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) పర్యవేక్షిస్తుంది. రహస్య ప్రభుత్వ సమాచారాన్ని ప్రభుత్వంలో ఉన్నవారు కార్పొరేట్ లాబీలకు ముందుగానే తెల పడంతో ఈ ఇన్సైడర్ ట్రేడింగ్ జరుగుతుంది. ఈ విషయం తెలియని సామాన్య ప్రజలు లక్షల కోట్లు నష్టపోతారు. ఆ సొమ్మంతా 'ఇన్సైడర్ల ఖాతాల్లోకి వెళ్లిపోతుంది.

యుద్ధానికి ముందు...: అమెరికా ఏ దేశంపైనైనా దాడులు చేయడం మొదలు పెట్టడానికంటే ముందు ఆ దేశ రక్షణ కంపెనీలైన లాకోడ్ మార్టిన్, రైథియోన్ టెక్నాలజీస్ వంటి సంస్థల షేర్లు వేగంగా పెరుగు తుంటాయి. ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేది ప్రధానంగా అమెరికాలోని ప్రధాన రాజకీయపార్టీల నేతలే కావడం గమనార్హం !

ఆయిల్ మార్కెట్లో...: ఇరాన్తో ఉద్రిక్తతలు పెరిగే ముందు క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్లో భారీ కొనుగోళ్లు నమోదయ్యాయి, యుద్ధ వార్తలు వెలువడిన వెంటనే ధరలు పెరగడంతో, ఈ లావాదేవీలు చేసినవారికి అనూహ్య లాభాలు వచ్చాయి. ఇన్సైడర్ ట్రేడింగ్ వల్లే ఇది సాధ్యమైందనే అనుమానాలకు అనేక ఆధారాలు లభించాయి.

వీరే వారు ...: అమెరికాలో కొంతమంది ఎంపీలు, ఉన్నతాధికారులు తమకు లభించే గోప్య సమాచారం ఆధారంగా స్టాక్స్ కొనుగోళు , అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అమెరికా అధ్యక్షుడే పెద్ద వ్యాపారవేత్త కావడంతో ఆయన సంపద పెరుగుదల పైనా 'ఇన్ సైడర్' అనుమానాలు బలపడుతున్నాయి. ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు జియోపాలిటికల్ అంశమే కాదనీ, ఆర్థిక మార్కెట్లలో గోప్య లాభాల రాజకీయంగా కూడా మారుతున్నాయని నిరూపితమవుతున్నాయి.

గతంలోనూ...: ఇన్సైడ్ ట్రేడింగ్ కేసుల్లో గతంలో అమెరికాకు చెందిన కొన్ని కంపెనీలు, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అమెరికాలో అత్యంత పెద్ద ఇన్సైడ్ ట్రేడింగ్ కేసుల్లో రాజ్ రాజరత్నం కేసు ఒకటి. గల్లియన్ గ్రూప్ అనే వైట్ హౌస్ యుద్ధ సమాచారంతో సరదాగ గరుడుడు మార్కెట్లలో భారీ వ్యాపారం.. వేల కోట్లు ఆర్జిస్తున్న కంపెనీలు గతంలో కొన్ని కేసుల్లో నిందితులకు శిక్షలు అయినా తీరుమారని కార్పొరేట్లు హెడ్జ్ ఫండ్ ద్వారా రాజ్ రాజరత్నం గోప్య సమాచారం ఆధారంగా ట్రేడింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. టెక్నాలజీ కంపెనీల్లోని ఉన్నతాధికారుల నుంచి సమాచారం సేకరించినట్టు నిరూపితమవడంతో 2011లో కోర్టు అతన్ని దోషిగా తేల్చి 11 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ఈ కేసు ద్వారా ఇన్సైడ్ సమాచారం ఆధారంగా భారీ లాభాలు పొందడం ఎలా జరుగుతుందో బాహ్య ప్రపంచానికి స్పష్టంగా తెలిసింది.

ప్రజలపై పర్యావ'రణం'
ఇది నేల కోతకు సంకేతం

మానవాళి అభివృద్ధిలో పర్యావరణానిది కీలకపాత్ర. అది ఎంత ఆరోగ్యంగా ఉంటే, మనం కూడా అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ ఉన్న జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు. పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక ప్రాంతంలోని భౌతిక, రసాయన, సాంస్కృతిక వాతావరణం, ఆ ప్రాంత పర్యావరణ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఇది ఆ ప్రాంతంలోని కాలుష్య స్థాయి, జీవావరణ వైవిధ్యం, పరిశుభ్రమైన తాగునీరు లభ్యత, పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది. పర్యావరణ సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 1.6 కోట్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. అంతేకాక, వందకు పైగా అనారోగ్యాలు పర్యావరణ ఆరోగ్య సమస్యలతో నేరుగా ముడిపడి ఉన్నాయని కూడా ఆ నివేదిక పేర్కొంది. 155 దేశాలు తమ పౌరులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కల్పించినప్పటికీ, భూమి, గాలి, నీరు, రసాయన కాలుష్యం వంటి "పర్యావరణ ప్రమాదాల" వల్ల 23 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. పర్యావరణ మార్పులు ప్రజల జీవనోపాధికి, ఆహార భద్రతకు ముప్పు తెస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయు కాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుంచి 70 లక్షల మంది మరణిస్తున్నట్టు అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రతి పది మందిలో తొమ్మిది మంది అధిక కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుకుంటున్నారు. నేడు ఢిల్లీ పరిస్థితి చూశాం. ప్రజలు ఇంట్లో కూడా మాస్కుతోనే జీవిస్తున్నారు. వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులదే కదా. మరో ముఖ్యమైన సమస్య ఏమిటంటే, భూమిపై సముద్ర మట్టం సంవత్సరానికి సగటున 3.2 మి.మీ పెరుగుతోంది. ఈ శతాబ్దం చివరి నాటికి అది దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల వల్ల సముద్ర తీర ప్రాంతాలు ముంపునకు గురై, సుమారు 34 కోట్ల నుంచి 48 కోట్ల మంది సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. ప్రతి గంటకు 300 ఫుట్బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలాగే కొనసాగితే, 2030 నాటికి ఇ ప్పుడున్న అడవులలో కేవలం పదిశాతం మాత్రమే మిగిలి ఉండవచ్చు. మహాస ముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్లో 30శాతం గ్రహిస్తాయి. అధిక కార్బన్ డయాక్సైడ్ వల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణకు గురవుతున్నాయి. దీనివల్ల 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుంచి 6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. కానీ ప్రప ంచంలో చాలా చోట్ల ఇది ఉండాల్సిన దాని కంటే చాలా తక్కువగా ఉంది. ఇది నేల కోతకు సంకేతం. మన దేశంలో పర్యావరణ పనితీరును మెరుగుపరచడానికి ప్రభుత్వానికి, పరిశ్రమలు, ప్రజలు కలిసి కృషి చేయాలి. ఈ పని కోసం అనేక కోణాల నుండి ప్రయత్నాలు అవసరం.



ఇరాన్ అణు ఒప్పందానికి రావాల్సిందే

అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు
మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరిం చారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధన మే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు. కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా–ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్తో పాటు, ట్రంప్ తన ఎఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై– (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది.

మైక్రోప్లాస్టిక్తో త్వరగా వృద్ధాప్యం ..!



అయినప్పుడు ఏర్పడే ఈ సూక్ష్మ కాలుష్య కణాలు, మానవ ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలను చూపిస్తు న్నాయని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇంటర్వెన్షనల్ పెయిన్ మెడిసిన్ ఫిజీషియన్ అయిన డాక్టర్ కునాల్ సూద్ ఈ సమస్య తీవ్రతను ఇటీవల ఇన్స్టాగ్రామ్ వీడియో (అక్టోబర్ 21) ద్వారా వివరించారు. ముఖ్యంగా గుండె, మెదడుకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు కూడా ఇవి కారణమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. "మీ కణాలు, అవయవాలు కాలంతో పాటు ఎంత బాగా పనిచేస్తాయనే జీవసంబంధిత వృద్ధాప్యానికి ఈ ప్లాస్టిక్ కణాలు ఆటంకం కలిగిస్తున్నాయి.

అవి కణాలపై ఒత్తిడి పెంచి, వాటి శక్తి సరఫరాను దెబ్బతీస్తాయి. కొన్నిసార్లు కణాలు సాధారణం కంటే త్వరగా పనిచేయడం ఆపేసేలా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి" అని డాక్టర్ సూద్ వివరించారు.

గుండెపోటు, స్ట్రోక్కు మైక్రోప్లాస్టిక్సే కారణమా ?: కణాల నష్టం, శక్తి సరఫరాకు ఆటంకం కలిగించడంతో పాటు, గుండె, మెదడు ఆరోగ్యంపై కూడా మైక్రోప్లాస్టిక్స్ ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని డాక్టర్ సూద్ తెలిపారు. "ఒక అధ్యయనం



ఆరోగ్యం : మైక్రోప్లాస్టిక్ పర్యావరణానికే కాదు, మనిషి ఆరోగ్యానికి కూడా పెను ప్రమాదంగా మారింది. మీకు తెలుసా ? గుండెపోటుకు మైక్రోప్లాస్టిక్కు సంబంధం ఉంది..! అంతేకాదు.. మనిషిని త్వరగా వృద్ధాప్యంలోకి తీసుకెళుతుంది..!

మైక్రోప్లాస్టిక్ అంటే ?: మైక్రోప్లాస్టిక్ అంటే చిన్న ప్లాస్టిక్ ముక్కలు.. దాని పొడవు 5 మిల్లీ.మీటర్ల కన్నా తక్కువ..! ఇది మన పర్యావరణంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ఫలితం..! మేకప్ ఐటమ్స్, ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ బ్యాగులు, సింథటిక్ వస్త్రాలలో మైక్రోప్లాస్టిక్స్ ఉంటాయి. ఇవన్నీ మనం పారేసే చెత్త ద్వారా ప్రయాణించి పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి.

ప్రైమరీ, సెకండరీ : ఈ అతిచిన్న ప్లాస్టిక్ ముక్కలు ప్రైమరీ, సెకండరీలుగా విభజింపబడ్డాయి. ప్రైమరీ మైక్రో ప్లాస్టిక్స్ ఉ ద్దేశపూర్వకంగా తయారయ్యాయి. వీటిని వేరే వస్తువుల తయారీకి ఉపయోగిస్తారు. బట్టలు, టైర్లు, మేకప్ల తయారీలలో వాడతారు. ఇక సెకండరీ మైక్రో ప్లాస్టిక్స్.. అత్యధికంగా మనకు కనిపిస్తాయి. పెద్దగా ఉండే ప్లాస్టిక్లు, ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ కుర్చీలు, ఫర్నీచర్ సామాగ్రిని తయారు చేయడానికి వాడతారు. వీటిని సరిగ్గా పారేయకపోతే.. సూర్యకాంతి, ఆక్సిజన్లు కలిసి ప్లాస్టిక్ను బలహీనం చేస్తాయి. అవి చిన్నచిన్నవిగా విడిపోయి మైక్రో ప్లాస్టిక్గా మారతాయి. వీటిని సెకండరీ మైక్రో ప్లాస్టిక్ అంటారు. ప్లాస్టిక్ డీకంపోజ్కు 100 సంవత్సరాలు పడుతుందని మనం తరచుగా వింటుంటాం. అయితే ఈ ప్లాస్టిక్ మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. జీర్ణాశయం పేగులలో చేరడం, టాక్సిక్ కెమికల్స్ను మన జీర్ణాశయంలో పంపడం, కణాలను దెబ్బతీయడం, మైక్రో బాక్టీరియా అంతరాయం, ఊపిరితిత్తుల సమస్యలు, బ్లడ్, బ్రెయిన్, నరాల సమస్యలు వస్తాయి. అందువల్ల ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం చాలా కీలకం. అవసరం.

వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తున్నాయి: శరీరంలోని ధమనుల నుంచి మెదడు, చివరికి పిండం వరకు చేరిన ఈ చిన్న కాలు ష్య కణాలు, కణాలపై ఒత్తిడి పెంచి, అవయవాల పనితీరును దెబ్బతీసి, జీవసంబంధిత వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తున్నా యని ఒక డాక్టర్ తన వీడియోలో హెచ్చరించారు. మైక్రోప్లా స్టిక్స్.. ఈ చిన్న కణాలు కేవలం పర్యావరణంలో కాలుష్యంగా మిగిలిపోవడం లేదు. అవి మనిషి శరీరంలోకి సైతం చొరబడి ఆరోగ్యంపై, జీవితకాలంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయనే ఆందోళన పెరుగుతోంది. ప్లాస్టిక్ విచ్ఛిన్నం వెల్లడించారు. మైక్రోప్లాస్టిక్స్కు, మానవ వృద్ధాప్యానికి మధ్య ఉ న్న లింక్ను ఆయన నొక్కి చెప్పారు. "మైక్రోప్లాస్టిక్స్ అనేది కేవలం పర్యావరణ సమస్య కాదు" అని డాక్టర్ సూద్ స్పష్టం చేశారు.

ధమనుల నుంచి మెదడు వరకు.. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ !: మైక్రోప్లాస్టిక్స్ ఇప్పుడు కేవలం పర్యావరణానికే పరిమితం కాలేదనే విషయాన్ని డాక్టర్ సూద్ ప్రముఖంగా ప్రస్తావించారు. "ఈ మైక్రోప్లాస్టిక్లను మనుషుల ధమనుల్లో, మెదడు కణజాలంలో, చివరికి గర్భధారణ సమయంలో మావిలో కూడా గుర్తించారు" అని ఆయన తెలిపారు. తాజాగా జరిగిన పరిశోధనలు ఈ భయంకరమైన వాస్తవాన్ని నిర్ధారిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కాలుష్య కణాలు శరీరంలోని కణాలపై ఒత్తిడి పెంచుతున్నాయని, ఇది వేగవంతమైన వృద్ధాప్యానికి దారితీస్తుందని సూద్ ప్రకారం, ధమనుల ఫలకా లలో ప్లాస్టిక్ శకలాలుఉన్న వ్యక్తుల లో గుండెపోటు,స్ట్రోక్వచ్చే ప్రమా దం, లేదా త్వరగా మరణిం చే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తేలింది" అని ఆయన పేర్కొ న్నారు. మైక్రోప్లాస్టిక్స్, మానవ ఆరోగ్యం, వఅద్ధా ప్యంపై పరిశో ధనలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ, ఈ చిన్న కాలుష్య కణాలు మనిషి శరీరం వృద్ధాప్యం చెందే విధానాన్ని నిశ్శబ్దంగా మార్చే స్తున్నాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



సమస్యలు వేధిస్తున్నాయా..

వేపతో చక్కటి పరిష్కారం..!



మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించ వచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలిత ంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినా లతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జీమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేవలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎగ్జీమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జీమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవు తుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..



వేసవికాలంలో లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటి లోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జామున్, జాము సీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడం లో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమ స్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయా న్ని శుభ్రపరచి ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.

మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉన్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!



సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.

బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

సల్మాన్‌కు జోడీగా నయనతార



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల÷నుంది.

పిల్లల్ని కనడానికి.. పెళ్లికి ఏం సంబంధం



గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న నటి నిత్యామీనన్. నటనలో జీవించడమే తప్ప, కృత్రిమమైన హొయలు పోవడం ఆమెకు అస్సలు తెలియదు. అందుకే ఆమె చేసే సినిమాలుఎంత డిఫరెంట్‌గా ఉంటాయో, ఆమె ఇచ్చే స్టేట్‌మెంట్స్ కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉంటాయి. తాజాగా పెళ్లి, పిల్లల విషయంలో నిత్యా చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయాలకు, సామాజిక కట్టుబాట్లకు భిన్నంగా ఆమె వ్యక్తపరిచిన అభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. చైల్డ్ ఆర్టిస్ట్‌గానే వెండితెరకు పరిచయమై, తెలుగులోకి రాకముందే దాదాపు ఎనిమిది సినిమాల్లో నటించి మెప్పించింది ఈ మలయాళ ముద్దుగుమ్మ. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, మొదటి చిత్రంతోనే కుర్రకారు గుండెల్లో గంటలు కొట్టేసింది. కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రల కంటే, నటనకు ప్రాధాన్యం ఉన్న క్యారెక్టర్ ఓరియెంటెడ్ రోల్స్‌నే ఎంచుకుంటూ స్లో అండ్ స్టడీగా దూసుకుపోతోంది. సినిమాలు తగ్గిన టైంలో సాధారణంగా హీరోయిన్లకు పెళ్లి ఎప్పుడు అనే ప్రశ్న ఎదురైతే ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తుంటారు. కానీ నిత్యా మాత్రం ఈ విషయాన్ని చాలా లోతుగా విశ్లేషించింది.

అయినా అలాంటి మగాడితో బిడ్డను కంటానంటా!



కోలీవుడ్ యంగ్ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి త్వరలో 'గట్ట కుస్తీ-2' చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. గత ఏడాది మామన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాను. ఇక ఇప్పుడు సూపర్ హిట్‌గా నిలిచిన 'గట్ట కుస్తీ' సీక్వెల్‌తో సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమయ్యారు. విష్ణు విశాల్ హీరోగా నటించగా.. చెల్లా అయ్యావు తెరకెక్కించారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాను జూలై 3న మూవీ మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీ బిజీ అయిపోయిన ఐశ్వర్య లక్ష్మి తాజా ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, పెళ్లి గురించి చేసిన కొన్ని షాకింగ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. తనకు పెళ్లి బంధంపై ఉన్న భయాలు, అలాగే తన ఆలోచనల్లో వచ్చిన మార్పుల గురించి ఐశ్వర్య లక్ష్మి మనసు విప్పి మాట్లాడారు. గతంలో తనకు పెళ్లి బంధంలోకి ప్రవేశించడానికి చాలా భయాలు, సమస్యలు ఉండేవి అని ఆమె చెప్పారు. ఆ పాపకు దగ్గరైనప్పుడు తనలోని మాతృత్వపు భావాలు ఒక్కసారిగా మేల్కొన్నాయని, ఒక బిడ్డకు జన్మనివ్వాలనే కోరిక తనలో కలిగిందని ఆమె వివరించారు.

రియా శింబుకు కోలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!

యంగ్ బ్యూటీ రియా శింబు తమిళ, మలయాళ చిత్రాలతో నటిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేశారు. 'కప్' మూవీతో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి వచ్చిన ఆమె 'సర్వం మాయ' సినిమాతో ఫుల్ ఫేమ్ రాబట్టుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఊహించని క్రేజ్ రాబట్టుకున్న రియా ప్రస్తుతం తమిళంలో మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ సరసన చియాన్-63 ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ఆనంద శంకర్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 60 ఏళ్ల విక్రమ్‌తో 21ఏళ్లున్న రియా శింబు రొమాన్స్ చేస్తుండటం విశేషం. చియాన్ విక్రమ్ సినిమాతో పాటు, తాజాగా రియా శింబు కోలీవుడ్‌లో మరో లక్కీ ఆఫర్ దక్కించుకున్నట్లు టాక్ . టాలెంటెడ్ యాక్టర్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా రాబోతున్న సరికొత్త చిత్రంలో రియా శింబు హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ప్రసిద్ధ దర్శకురాలు కిరుత్తిగ ఉదయనిధి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన షూటింగ్ కూడా శరవేగంగా ప్రారంభం కాగా.. మరో వారం రోజుల పాటు నిర్విరామంగా కొనసాగించి ముఖ్యమైన సీన్స్ పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారట. మానవ సంబంధాల మధ్య ఉండే సంక్లిష్టమైన భావోద్వేగాలను, పాత్రల మధ్య కెమిస్ట్రీని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంలో దర్శకురాలు కిరుత్తిగ ఉదయనిధికి మంచి పేరుంది. అందువల్ల, విజయ్ సేతుపతి, రియా శింబు కాంబినేషన్‌లో ఆమె నుండి ఒక మంచి ఎమోషనల్ అండ్ ఇంట్రెస్టింగ్ డ్రామా రాబోతున్నట్లు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com